

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 29-11-2024 | సంపుటి - 21 | సంచిక -221 | రూ : 4 | పేజీలు: 8





## మెట్రో రెండో దశతో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- హైదరాబాద్ మెట్రో రైల్ 7వ వార్షి కోత్సవంలో ఎన్వీఎస్ రెడ్డి
- రెండో దశ నిర్మాణానికి నిధుల లభ్యత పుష్కలమని వెల్లడి

# టెన్త్‌లో గ్రేడింగ్ ఎత్తివేత..

- ఎస్సెస్సీ మార్కులతోనే ఇంటర్ అడ్మిషన్లు
- 20 ఇంటర్నల్ మార్కుల తొలగింపు
- మళ్లీ 100 మార్కులకు ఎగ్జామినేషన్
- ఇకనుంచి 24 పేజీల ఆన్సర్‌షీట్ బుక్‌లెట్
- ఇంటర్ ఫస్టియర్‌లో 'దోస్త్' తరహా అడ్మిషన్లు

హైదరాబాద్,నవంబర్ 28 : పదో తరగతి పరీక్షల విధానంలో పాఠశాల విద్యాశాఖ కీలక మార్పులు చేసింది. గ్రేడింగ్ విధానానికి స్వస్తి పలికింది. ఇప్పటివరకు ఉన్న 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేసింది. మొత్తం 100 మార్కులకు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త విధానాన్ని 202425 విద్యాసంవత్సరం నుంచే అమలు చేయాలని అధికారులను ఆదేశించింది. అలాగే ఐదు పరీక్షలకు 24 పేజీల బుక్‌లెట్ (ఆన్సర్‌షీట్)ను ఇవ్వనుండగా, సైన్స్ సబ్జెక్ట్‌కు

తరువాయి 2లో



## లోక్‌సభలో కొత్త కళ




# నాడు అయోధ్య.. నేడు సంభాల్

- రెండు ఘటనలకూ సారూప్యతలు
- హింస, కోర్టులలో పిటిషన్లతో హిందూత్వ శక్తుల వ్యూహాలు
- సర్వే సమయంలో సంభాల్ రణరంగం
- ముస్లిం సమాజమే టార్గెట్

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో ఇటీవలి హింసాత్మక ఘటనలతో ఎప్పుడు ఏం జరుగుతుందో? అన్న భయాందోళన మేఘాలు ఆవరించాయి. ప్రస్తుత పరిస్థితులు అదే రాష్ట్రంలోని 'అయోధ్య'లో గతంలో చోటు చేసుకున్న హింసను, ఘటనలను గుర్తు చేస్తున్నాయి. రామ మందిర నిర్మాణం పేరుతో బాబ్రీ మసీదును కూల్చివేసిన హిందూత్వ శక్తులు.. ఇప్పుడు సంభాల్‌లోని షాహీ జామా మసీదును టార్గెట్ చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇందులో భాగంగానే అయోధ్య

తరువాయి 2లో



## ఫ్యాబ్ సిటీలో ఐటి సంస్థలు.. పరిశ్రమలు

- ఫ్యూచర్ సిటీతో అనుసంధానానికి కార్యాచరణ 27న పీఏబీ ప్రతిపాదన

2లో



# సముద్ర గర్భ మైనింగ్ వేలం ప్రారంభం

- విక్రయానికి 13 మైన్స్

న్యూఢిల్లీ: సముద్ర గర్భ ప్రాంతాల్లో ఖనిజ నిక్షేపాల వేలం మొదటి రౌండ్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. వీటిలో 13 మైన్స్‌ను విక్రయానికి ఉంచడం జరిగింది.ఈ మైన్స్‌లో మూడు సున్నపు మట్టి, మూడు నిర్మాణ ఇసుక, ఏడు పాలీమెటాలిక్ నాడ్యూల్స్ క్రస్ట్‌లు ఉన్నాయి. సముద్రగర్భ ఖనిజ వనరుల అన్వేషణ విషయంలో భారత్ పురోగతిని ఈ కేటాయింపులు సూచిస్తాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ఈ ఖనిజాలు మౌలిక సదుపాయాల అభివృద్ధి, హైటెక్ తయారీ, గ్రీన్ ఎనర్జీ పరివర్తనకు కీలకం కావడం గమనార్హం. వేలానికి సిద్ధమైన ఆఫ్‌షోర్ ప్రాంతాలలో ప్రాదేశిక జలాలు, కాంటినెంటల్ షెల్ఫ్, ప్రత్యేక ఆర్థిక మండలి, దేశంలోని ఇతర సముద్ర మండలాలు ఉన్నాయి.

* **ఖనిజ సంపద పటిష్టతను సూచిస్తోంది: మంత్రి కిషన్ రెడ్డి**

వేలం ప్రారంభ కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఆఫ్‌షోర్ బ్లాకుల అన్వేషణ వల్ల

తరువాయి 2లో



# ఎన్నో ఏళ్ల కల.. నెరవేరిన వేళ!

- సమీకృత కోచ్ ఫ్యాక్టరీతో కాజీపేటకు మహర్దశ
- అయోధ్యపురం వద్ద నిర్మిస్తున్న షెడ్లు

కాజీపేట : హనుమకొండ జిల్లా కాజీపేట మండలం అయోధ్యపురం వద్ద కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై రైల్వే మంత్రిత్వ శాఖ గురువారం స్పష్టమైన ప్రకటన చేయడంతో ఉమ్మడి వరంగల్ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

తరువాయి 2లో






# మన్యం గజగజ

- గణనీయంగా తగ్గిన కనిష్ట ఉష్ణోగ్రతలు
- గతేడాది కన్నా ఐదు డిగ్రీల తక్కువ నమోదు
- డుంబ్రిగూడలో 8.6 డిగ్రీలు..
- జి.మాడుగుల, జీకే వీధిలలో 8.7 డిగ్రీలు..
- తీవ్రంగా పెరిగిన చలిగాలులు, పొగమంచు

చింతపల్లి: మన్యంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. దట్టంగా పొగమంచు కురవడంతోపాటు శీతల గాలులు, చలి తీవ్రత పెరిగాయి. దీంతో మన్యం వాసులు గజగజ వణుకుతున్నారు. గురువారం డుంబ్రిగూడలో 8.6 డిగ్రీలు, జి.మాడుగుల, జీకే వీధిల్లో 8.7 డిగ్రీలు, హుకుంపేటలో 8.8 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ ఉష్ణోగ్రతల విభాగం నోడల్ 0

తరువాయి 2లో

# ఫిరాయింపు ఎమ్మెల్యేలు

## ఓటింగ్‌లో పాల్గొనవద్దని ఆదేశించాలి

- హైకోర్టులో కేఏ పాల్ వాదన
- మధ్యంతర ఉత్తర్వుల జారీకి ధర్మాసనం నిరాకరణ

హైదరాబాద్, నవంబర్ 28 : పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు శాసనసభా వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా, ఓటింగ్‌లో పాల్గొనకుండా ఉత్తర్వులు జారీ చేయాలంటూ ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. అనర్హత వేటు వేయాలనే పిటిషన్లు స్పీకర్ ఎదుట విచారణలో ఉన్నాయని, తగిన సమయంలోగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణను పూర్తి చేయాలని తాము ఇటీవల

తరువాయి 2లో



# 7 ఏళ్లు..ఘనమైన మైలురాళ్లు

- 44.2 మిలియన్ కి.మీ. తిరిగిన మెట్రో రైళ్లు బ్రేకింగ్ వ్యవస్థ ద్వారా 220 మి.యూనిట్ల విద్యుదుత్పత్తి



హైదరాబాద్ : ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)లో అతి పెద్దదైన హైదరాబాద్ మెట్రో రైలు ఆపరేషన్స్ పరంగా మరో మైలు రాయిని చేరుకుంది. 2017 నవంబరు 28న ప్రారంభమైన మెట్రో గురువారం ఏడో వార్షికోత్సవం జరుపుకొంది. పీపీపీలో ఏడేళ్లుగా విజయవంతంగా నడిపిన ప్రాజెక్ట్‌గా అరుదైన గుర్తింపు

తరువాయి 2లో

# టెన్త్‌లో గ్రేడింగ్ ఎత్తివేత..

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం ఫిజికల్ సైన్స్‌కు 12 పేజీలు, బయాలజికల్ సైన్స్‌కు 12 పేజీల చొప్పున బుక్‌లెట్లను అందజేయనున్నారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్నల్ మార్కుల కేటాయింపులో పారదర్శకత కొరవడిందని ఆరోపణలు వచ్చాయి. కొంద రు ఉపాధ్యాయులు ఉద్దేశపూర్వకంగా కొంద రు విద్యార్థులకు ఎక్కువ, మరికొందరికి తక్కు వ మార్కులు వేస్తున్నారనే విమర్శలు వచ్చా యి. దీంతో ఈ పద్ధతిని పాఠశాల విద్యాశాఖ తొలగించింది.

*** వచ్చే ఏడాది నుంచి ఇంటర్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్లు**

202526 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. పదో తరగతి మార్కుల ఆధారంగా ఇంటర్ ఫస్టియర్‌లో సీట్లు కేటాయిస్తారు. ఇందుకోసమే పదో తరగతిలో గ్రేడింగ్ విధానాన్ని రద్దుచేసి, మార్కుల విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్లను (దోస్త్ పోర్టల్ ద్వారా) ఆన్‌లైన్‌లోనే చేపడుతున్నారు. ఇంటర్‌లో విద్యార్థులు సాధించిన మార్కులు, మెరిట్ ఆధారంగా విద్యార్థుల నుంచి ఆప్షన్లు స్వీకరించి, సీట్లు కేటాయిస్తున్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సర్కారు హయాం(2015) నుంచే ఈ విధానం విజయవంతంగా అమలవుతున్నది. ప్రైవేట్ కాలేజీల ఆగడాలకు అడ్డుకట్టపడింది. ఇదే తరహాలో ఇంటర్‌లోనూ ఆన్‌లైన్ అడ్మిషన్లు చేపట్టాలన్న డిమాండ్లున్నాయి. అయితే పదో తరగతిలో అమలుచేస్తున్న గ్రేడింగ్ ఆధారంగా ఇంటర్‌లో సీట్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో పదో తరగతిలో నిరంతర సమగ్ర మూల్యాంకనం, గ్రేడింగ్ పద్ధతిని రద్దుచేశారు. కొత్తగా ఈ మార్కుల విధానంతో ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల అడ్మిషన్ దందాకు చెక్‌పడనుంది. ఆన్‌లైన్ అడ్మిషన్లతో విద్యార్థి తనకు నచ్చిన కాలేజీలో.. నచ్చిన చోట చేరేవీలుంటుంది.

*** గ్రేడింగ్ తొలగింపును స్వాగతిస్తున్నాం**

పదో తరగతిలో గ్రేడింగ్ విధానం తొలగింపును స్వాగతిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్రాధ్యక్షుడు పీ రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి, కోశాధికారి తుకారం అన్నారు. ఇంటర్నల్ మార్కుల తొలగింపు విద్యార్థుల ఉన్నతికి మేలు చేస్తుందని, ఉపాధ్యాయులపై కూడా భారం తగ్గి బోధనపై దృష్టిపెట్టే అవకాశం కలుగుతుందని గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. మిగిలిన తరగతులకు కూడా ఈ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు.

# మెట్రో రెండో దశతో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

హైదరాబాద్: మెట్రోరైలు రెండో దశ ప్రాజెక్టు భాగ్యనగర అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలవనుందని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైల్ లిమిటెడ్ సంస్థల ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి అన్నారు. ప్రపంచంలోని ప్రధాన నగరాల్లో హైదరాబాద్ ఒకటిగా, అద్భుతమైన గ్లోబల్ సిటీగా అవతరించనుందని చెప్పారు. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టును ప్రారంభించి ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఆధ్వర్యంలో అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో గురువారం 7వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ మెట్రో రెండో దశకు ఇప్పటికే భూసేకరణ ప్రారంభమైందని.. త్వరలోనే ప్రాథమిక పనులను ప్రారంభిస్తామని చెప్పారు. రెండో దశ ప్రాజెక్టుకు నిధుల లభ్యత పుష్కలంగా ఉందని.. కేంద్రం అనుమతి లభించగానే పెట్టుబడి పెట్టేందుకు మల్టీ లేటరల్ డెవలప్‌మెంట్ బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని ఆయన వివరించారు.

**అదనపు కోచ్‌ల కోసం సన్నాహాలు...**

ప్రస్తుతం రూ. 6 వేల కోట్లకుపైగా నష్టాలతో మెట్రో నడుస్తున్నప్పటికీ వచ్చే మూడు, నాలుగేళ్లలో నష్టాలను అధిగమించి లాభాల బాటలో పయనించే అవకాశం ఉందని ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ, సీఈఓ కేవీబీ రెడ్డి తెలిపారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మెట్రో రైళ్ల ఆపరేషన్‌ను మరింత సమర్థంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం కొత్త కోచ్‌లను తెప్పించేందుకు సన్నాహాలు చేపట్టామని.. మరో 3 నెలల్లో అదనపు కోచ్‌లకు పరిష్కారం లభిస్తుందని ఆయన వివరించారు. అయితే భద్రతా తనిఖీలు పూర్తి చేసుకొని ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చేందుకు 1215 నెలలు పట్టొచ్చన్నారు. 10 లక్షల మంది ప్రయాణించేలా అదనపు కోచ్‌లు, రైళ్ల నిర్వహణ ఉంటుందని వివరించారు. కాగా, ఈ ఏడేళ్లలో మెట్రో రైళ్లలో 63.40 కోట్ల మంది ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఓటింగ్‌లో పాల్గొనవద్దని ఆదేశించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశామని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో పిటిషనర్ అభ్యర్థనను ఆమోదించలేమని తేల్చి చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే ఫిరాయింపు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఉత్తర్వులు జారీ చేయలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జే శ్రీనివాస్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, కాలే యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, ఎం సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీపై అనర్హత వేటు వేయాలని కోరుతూ కేఏ పాల్ ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. వ్యక్తిగత హోదాలో పిల్ దాఖలు చేసిన పాల్ వాదనలు వినిపిస్తూ, దానం నాగేందర్‌కు ఫిరాయింపులకు పాల్పడటం వెన్నతో పెట్టిన విద్యలా మారిందని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి, ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి చేరడమే కాకుండా సికింద్రాబాద్ లోక్‌సభ సీటుకు కాంగ్రెస్ తరఫున పోటీ చేశారని వివరించారు. ఇలాంటి ఎమ్మెల్యేలను కొనసాగించేందుకు వీల్లేదని, ప్రజాతీర్పును కాలరాశారని పేర్కొన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. స్పీకర్ చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తుంటే రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత హైకోర్టు, సుప్రీంకోర్టులకు మాత్రమే ఉంటుందని ఈ పరిస్థితుల్లో హైకోర్టు జోక్యం చేసుకుని ప్రజాతీర్పు కాలరాసే వాళ్లను అడ్డుకోవాలని కోరారు.

# సముద్ర గర్భ మైనింగ్ వేలం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని ఖనిజ సంపద మరింత పటిష్టం అవుతుందని తెలిపారు. భారతదేశంలో కీలకమైన ఖనిజాల కోసం డిమాండ్ పెరుగుతోందని వివరించారు. లిథియం డిమాండ్ ఎనిమిది రెట్లు పెరుగుతుందని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత్ త్వరలో క్రిటికల్ మినరల్స్ మిషన్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

*** భాగస్వాములకోసం అన్వేషణ: వీఎల్ కాతా రావు**

ఖనిజ అన్వేషణ, అభివృద్ధి విభాగంలో భాగస్వాముల కోసం ప్రభుత్వం ప్రయతిస్నస్తున్నట్లు గనుల శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు ఈ సందర్భంగా తెలిపారు. ఖనిజాలపై పరిశోధన అభివృద్ధిపై కూడా దృష్టి సారించినట్లు తెలిపారు. సముద్ర గర్భ మైనింగ్ వేలం ప్రక్రియ ప్రారంభం నేపథ్యంలో దేశ, విదేశాల్లో రెండు మూడు రోడ్‌షోలు చేయడానికి తాము సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. గనుల అదనపు కార్యదర్శి సంజయ్ లోహియా మాట్లాడుతూ, ఆఫ్‌షోర్ మినరల్ బ్లాక్‌లను విజయవంతంగా వేలం వేయడానికి అవసరమైన అన్ని నిబంధనలను పూర్తి చేసినట్లు చెప్పారు. ఆఫ్‌షోర్ ప్రాంతాలలో మైనింగ్‌ను చేపట్టే చర్యలు తీసుకోవడమే మనకు సవాలు అని ఆయన పేర్కొంటూ, అయితే ఆయా చర్యల్లో విజయవంతం అవుతామన్న భరోసాను వ్యక్తం చేశారు. కోబాల్ట్, నికెల్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, పాలీమెటాలిక్ నాడ్యూల్స్ వంటి అధిక డిమాండ్ నేపథ్యంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి అలాగే సప్లై చైన్‌ను స్థిరీకరించడానికి భారత్ విభిన్న ఖనిజ వనరులను అభివృద్ధి చేయాలని గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**గ్లోబల్ లీడర్‌గా ఎదగడమే లక్ష్యం**

ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్, 2002ను పార్లమెంటు గత ఏడాది ఆగస్టులో సవరించింది. ఆఫ్‌షోర్ ప్రాంతాలలో ఖనిజ బ్లాకుల కేటాయింపు విధానంగా వేలాన్ని తప్పనిసరి చేసింది. వనరుల అన్వేషణవెలికితీత కోసం ఉత్పత్తి లీజులు, మిశ్రమ లైసెన్స్‌ల మంజూరును క్రమబద్ధీకరణ వంటి చర్యలను తీసుకోడానికి ప్రభుత్వాన్ని ఈ సవరణ అనుమతిస్తుంది. భారత్ సముద్రగర్భంలో ఖనిజాల అన్వేషణలో అడుగుపెట్టినప్పుడు, దాని పారిశ్రామికగ్రీన్ ఎనర్జీ రంగాలను పెంపొందించడమే కాకుండా కీలకమైన ఖనిజాలలో గ్లోబల్ లీడర్‌గా తన స్థానాన్ని పొందడం కూడా లక్ష్యంగా పెట్టుకుంది.

# మన్యం గజగజ

(మొదటి పేజీ తరువాయి)

అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. అదేవిధంగా అరకులోయలో 9.1, డిగ్రీలు, పెదబయలులో 9.5, చింతపల్లిలో 9.4, పాడేరులో 9.8, ముంచింగ్‌పుట్టులో 11.2, కొయ్యూరులో 13.3, అనంతగిరిలో 15.5 డిగ్రీలు చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వివరించారు. వారం రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు స్థిరంగా ఉన్నాయి. బుధవారం నుంచి ఈ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది నవంబర్ 10, 12, 29, 30 తేదీల్లో 13 నుంచి 13.5 డిగ్రీలు మాత్రమే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది డి సెంబర్ నెలలో నమోదయ్యే కనిష్ట ఉష్ణోగ్రతలు ముందుగానే నమోదు కావడంతో మన్యం ప్రాంత ప్రజలు వణుకుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చలిగాలులు బాగా వీస్తున్నాయి. ఉదయం 9.30 గంటలు దాటే వరకు పొగమంచు వదలడం లేదు. పొగమంచు, చలి తీవ్రత వల్ల వాహనచోదకులు, విద్యార్థులు, పొలం పనులకు వెళ్లే రైతులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.000

# ఫ్యాబ్ సిటీలో ఐటీ సంస్థలు.. పరిశ్రమలు

హైదరాబాద్, మహేశ్వరం: తుక్కుగూడ ఫ్యాబ్‌సిటీలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, పరిశ్రమలశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

**7 ఏళ్లు..ఘనమైన మైలురాళ్లు**

ఫ్యాబ్ సిటీ ప్రత్యేక ఆర్థిక మండలిలోని 922 ఎకరాలను కేంద్ర ప్రభుత్వం డీనోటిఫై చేయడంతో ఆయా విభాగాల అధికారులు అందులో వాటిని ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఫ్యాబ్‌సిటీకి 15 కిలోమీటర్ల దూరంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణమవుతున్న నేపథ్యంలో మధ్యలో మరిన్ని ఐటీ సంస్థలు, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్ సంస్థలతో అనుసంధానించేందుకు కార్యాచరణ రూపొందించారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, షాబాద్ మండలాల్లో ఇప్పటికే బహుళజాతి సంస్థలు పరిశ్రమలను నెలకొల్పడంతో ఫ్యాబ్‌సిటీలో ఇలాంటి పరిశ్రమలకు అనువైన పరిస్థితులను కల్పిస్తున్నారు.

# 7 ఏళ్లు..ఘనమైన మైలురాళ్లు

(మొదటి పేజీ తరువాయి)

మన మెట్రోకి దక్కింది. 69.2 కి.మీ.ల మొదటి దశ మెట్రోలో తొలుత మియాపూర్ నుంచి అమీర్‌పేట, అమీర్‌పేట నుంచి నాగోల్ వరకు సేవలను 2017లో ప్రారంభించారు. రీజెనరేటివ్ బ్రేకింగ్ సాంకేతికతతో మెట్రో బ్రేకు వేసినప్పుడు కొంత విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఏడేళ్లలో ఏకంగా 220 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేసింది. ఇప్పటివరకు మొత్తం 44.2 మిలియన్ కి.మీల దూరం మెట్రో రైళ్లు పరుగులు పెట్టాయి.ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ (ఎఫ్‌సీపీఏ/అవినీతి నిరోధక) చట్టం నిబంధనలను

# నాడు అయోధ్య.. నేడు సంభాల్

(మొదటి పేజీ తరువాయి)

లోని ఫార్ములాను హిందుత్వ శక్తులు పాటిస్తున్నాయని చెప్తున్నారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపీ, మథురలోని షాహీ ఈద్గా కేసుల్లోనూ ఇదే సారుప్యతను చూడొచ్చని వారు అంటున్నారు. మసీదు ఉన్న ప్రాంతంలో ఆలయం ఉండేదంటూ మొదట కోర్టును ఆశ్రయించటం, ఆ తర్వాత సర్వేలకు న్యాయస్థానాలు ఆదేశించిటం వంటివి ఇందులో కనిపిస్తాయని అంటున్నారు. ఇప్పుడు సంభాల్ మసీదు విషయంలోనూ ఇదే జరుగుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

**రెండో సర్వేతో చెలరేగిన హింస**

ఈనెల 24న షాహీ జామా మసీదులో అధికారుల సర్వే విషయమై అక్కడి స్థానికులు వ్యతిరేకించటం, ఆ తర్వాత పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర ఘర్షణ పరిస్థితులు తలెత్తిన విషయం విదితమే. ఆందోళన చేస్తున్న స్థానికులను కట్టడి చేయటానికి పోలీసులు భాష్పవాయువును ప్రయోగించటమే గాక కాల్పులు సైతం జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు ముస్లింలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు, పోలీసులతో మొత్తం 30 మందికి పైగా గాయాలైనట్టు సమాచారం.

ఆ తర్వాత ఈ అంశం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. రాజకీయంగానూ విమర్శలకు దారి తీసింది. ఈ హింసాత్మక ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ..దీనికి బిజెపిదే బాధ్యత అని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై అక్కడి ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అసలు ఘటనతోనే సంబంధం లేని తమ పార్టీ ఎంపీ జియాఉర్ రహ్మాన్, స్థానిక ఎమ్మెల్యే కుమారుడిపై కేసులు పెట్టటాన్ని తప్పుబట్టారు. కుట్రతో ఒక ప్రణాళిక ప్రకారం అల్లర్లు జరిగేలా చేసి, వారిపై కేసులు నమోదు అయ్యేలా చేసిందని యోగి సర్కారుపై ఎస్పీ ఆరోపణ. అయోధ్య అంశంలోనూ ఇదే విధమైన హింస చెలరేగి, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందనీ, ఇప్పుడు సంభాల్ కూడా అవే పరిస్థితులను ఎదురు చూస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

**జిల్లా యంత్రాంగంపై బాధిత కుటుంబాల ఆగ్రహం**

అల్లర్ల సమయంలో స్థానిక జిల్లా యంత్రాంగం, పోలీసులు వ్యవహరించిన తీరుపై మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సర్వేకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న గుంపుపై పోలీసులు కాల్పులు జరిపారని అంటున్నారు. మసీదు మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మెన్, లాయర్ జాఫర్ అలీ సైతం అధికారులు వ్యవహరించిన తీరును ఎత్తి చూపారు. మసీదులోని వాటర్ ట్యాంకును సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు ఖాళీ చేయించి, దానిని తనిఖీ చేయాలని చెప్పటంతో నిరసనకారుల్లో ఆందోళన వ్యక్తమైందని తెలిపారు. మసీదుల్లో తవ్వకాలు జరుపుతారేమోనని స్థానికులు భావించారని చెప్పారు.

**సామాజిక మాధ్యమాల్లో పోలీసు కాల్పుల వీడియో వైరల్**

పోలీసులు తుపాకులతో కాల్పులు జరుపుతున్నటువంటి కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావటం గమనార్హం. దీంతో, అధికారులు, పోలీసుల వాదనల పట్ల అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. అయితే, ఈ వీడియోకు సంబంధించి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉన్నది. అయితే గుంపుపై కాల్పులు జరపాలని పోలీసు అధికారులు, జిల్లా మేజిస్ట్రేటు చర్చించుకుంటున్న సమయంలో తాను ఉన్నానని జాఫర్ అలీ చెప్పారు. ఈ వ్యాఖ్యలు చేసిన కొన్ని గంటలకే పోలీసులు జాఫర్ అలీని కస్టడీలోకి తీసుకోవటం గమనార్హం. గుంపు కాల్పులు జరిపిందని పోలీసులు చెప్తున్నారనీ, అయితే నిరసనకారులు ఒకరినొకరు చంపుకుంటారని ఆయన అన్నారు. హింసాత్మక ఘటనల అనంతరం ఇప్పుడు ఈ వాదన సంభాల్‌లోని ముస్లిం సమాజంలో వినిపిస్తున్నది. పోలీసు వాదనల్లో లాజిక్ లేదనీ, తొందరపాటుగా సర్వేకు ఆదేశించి, నిర్వహించిన విధానం ముస్లిం సమాజాన్ని టార్గెట్ చేస్తున్నదనటానికి ఒక రుజువని అక్కడి స్థానికులు అంటున్నారు.

**సర్వేపై సమాచారం కూడా లేదు..**

అయితే, రెండో సర్వే కోసం నవంబర్ 24న అధికారులు మసీదు వద్దకు చేరుకోవటంతో సంభాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సర్వే గురించి తమకు సమాచారం లేదని స్థానికులు చెప్పారు. రెండోసారి సర్వే విషయంలో పోలీసులు, జిల్లా యంత్రాంగం అత్యుత్సాహం ప్రదర్శించినట్లు తెలిపారు.

నవంబర్ 19 నాటి సర్వే కంటే పెద్ద మొత్తంలో పోలీసులు మసీదు వద్ద మోహరించారని మసీదుకు దగ్గరలో నివసించే స్థానికుడు ఇష్తియాక్ హుస్సేన్ తెలిపాడు. రెండో సారి జరిపిన సర్వే గురించి తమకెవరికీ సమాచారం లేకపోవటంతో, ఏదో జరగబోతున్నదన్న ఆందోళన, భయం అందరిలో నెలకొన్నదనీ, దీంతో మసీదుకు వెళ్లే దారి పెద్ద జనంతో నిండిపోయిందని స్థానికులు తెలిపారు. రెండోసారి జరిపిన సర్వే సమయంలో హిందూ పిటిషనర్ల తరఫున 20 మంది మసీదులోకి వెళ్లారనీ, ముస్లిం సమాజం నుంచి జాఫర్ అలీ ఒక్కడే ఉన్నాడని చెప్పారు. హింసలో చనిపోయిన మృతుల బంధువులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ,తమ పిల్లలు, తల్లిదండ్రుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయితే 2013లో ఇంటిని ప్రియురాలు హాఫీనా శుభ్రంచేస్తుండగా పాత కంప్యూటర్ విడిభాగాలున్న ఒక పాత నల్ల సంచి కనిపించింది. దీనిని పడేయాలా? అని జేమ్స్‌ను హాఫీనా అడగ్గా అవసరం లేదు పడేసెయ్ అని చెప్పాడు. దీంతో బయటికెళ్తూ దారిలో ఉన్న చెత్తకుప్పలో దానిని పడేసి వెళ్లిపోయింది. తర్వాత ఇద్దరూ దాని కోసం వేట కొనసాగించారు. అయితే తాజా దర్యాప్తులో.. ఆమె గతంలో పడేసిన సంచిలోనే హార్డ్‌వేర్ ఉందని తాజాగా వెల్లడైంది. హార్డ్‌వేర్‌లోని డిజిటల్ కీ సాయంతో అందుబాటులోకి వచ్చే 8,000 బిట్‌కాయిన్ల ప్రస్తుత మార్కెట్ విలువ

# ఎన్నో ఏళ్ల కల.. నెరవేరిన వేళ!

(మొదటి పేజీ తరువాయి)

వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు కాజీపేట అభివృద్ధికి బాటలు పడనున్నాయి.

ఒక్కో అడుగు ఇలా.. : విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా కేంద్రం కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం దేశంలో రాయ్‌బరేలీ (ఉత్తర ప్రదేశ్), కపుర్తల (పంజాబ్)లో కోచ్ ఫ్యాక్టరీ, చెన్నై (తమిళనాడు)లో ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ఉన్నాయి. కాజీపేటలో ఏర్పాటు చేసే ఫ్యాక్టరీని కూడా ఇంటిగ్రేటెడ్‌గా పేర్కొంటున్నారు. ఇక్కడ అన్ని రైళ్లకు వినియోగించే ఆధునిక ఎల్‌హెచ్‌బీ కోచ్‌లను తయారు చేసే అవకాశం ఉంది. గతంలో వ్యాగన్ రిపేర్ వర్క్‌షాపు అనుకున్నారు. విమర్శలు రావడంతో దీనిని వ్యాగన్ తయారీ పరిశ్రమగా, ఆ తర్వాత పిరియాడికల్ ఓవరాలింగ్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేశారు. దీనికి రూ.521 కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు. తాజాగా ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీగా అప్‌గ్రేడ్ చేశారు. దీంతో దేశంలో కాజీపేటకు ప్రధాన గుర్తింపు లభించే అవకాశం ఉంది. విస్తృతంగా ఉద్యోగావకాశాలు..: కోచ్ ఫ్యాక్టరీలో పనిచేయడానికి దశల వారీగా 3 వేల నుంచి 5 వేల మంది వరకు ఉద్యోగులు అవసరం పడుతారు. ఆ మేరకు ఉద్యోగావకాశాలు విస్తృతంగా లభిస్తాయి. పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుంది. మరోవైపు ఫ్యాక్టరీలో పారిశుద్ధ్యం, కోచ్‌ల క్లీనింగ్ వంటి పనులకు ఔట్ సోర్సింగ్ లేదా ప్రైవేటు ఉద్యోగులను ఉపయోగించుకుంటారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

* కార్యాలయంలో మధ్య వర్తులు చెప్పిందే వేదం
* ప్రతీ పనికి ఒక రేటు
* ఎప్పటి నుంచో నిఘా వర్గాల నజర్.?
* ప్రక్షాళన జరగాలి అంటున్న బాధితులు

(ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా ) : ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తోడేళ్లదే రాజ్యాంగ మారింది. పైసలు లేనిదే ఫైలు రిజిస్ట్రేషన్ కావడం లేదన్న ఆరోణలు తీవ్రంగా ఉన్నాయి. ఇక్కడ ప్రతి పనికి ఓ రేటు ఉంది. ఏ పని కావాలన్నా చేయి తడపాల్సిన పిరిస్థితి నెలకొంది.కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఎవరికి తోచిన విదంగా వారు దోచుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అమాయక ప్రజలను నమ్మించి వారి ఇండ్లు, ప్లాట్లు కూడా ఎసరు పెట్టే మోసగాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. భూములకు డిమాండ్ పెరగడంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములు, పేద రైతుల భూములు అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారన్న వాదనలు ఉన్నాయి.




కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు నమోదుకాకుండా సమస్యలు సృష్టించి నిలిపివేసి నానారకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. భూములు ఆన్లైన్లోనూ, నమోదు కావాలంటే చేతులు తడపాల్సిన పరిస్థితులుఏర్పడినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కార్యాలయం పక్కనే కన్సల్టెంట్ ఆఫీసులు ఏర్పాటు చేసుకొని ఇంటికి ఒక రేటు,ప్లాటుకు ఒక రేటు నిర్ణయించి ఇంత చొప్పునచేతులు తడిపిన తర్వాతనేసబ్ రిజిస్ట్రార్ తో రిజిస్ట్రేషన్ల చేస్తున్నారన్న వాదనలులు ఉన్నాయి. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయలలో జరుగుతున్న అవినీతిని చెక్ పెట్టడంలో భాగంగా ప్రతినిత్యం జిల్లా డిఆర్ఓ పర్యవేక్షణ చేస్తూ పారదర్శంగా రిజిస్ట్రేషన్లు చేయాలి అని ఆదేశాలు జారీ చేస్తున్న పట్టించుకోకుండా అక్రమార్కులతో చేతులు కలిపి తమకు అనుకూలంగా మార్చుకొనిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో వివాదాలు సృష్టిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.కొందరు దళారులు ఏకంగా అంతా వారైనడిపిస్తున్నారఅంటూ కార్యాలయ బాధితులు వాపోతున్నారు.ఒక వైపు మామూళ్లు మాట్లాడుకొన్నతర్వాతనే పనులు చేపిస్తూ దళారి అవతారం ఎత్తినట్లు సర్వత్రావిమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**కార్యాలయంపై ఎసిబి నిఘా ?**

ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు,మామూళ్ల వ్యవహారంపై ఎప్పటి నుంచో అవినీతి నిరోధక శాఖఅధికారులు నజర్ వేసినట్లు సమాచారం. కార్యాలయంలో నేరుగాడబ్బులు తీసుకోకుండా దళారుల, పైరవీ కారుల సహాయంతోడబ్బులు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఈకార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై అధికారులు చర్యలు తీసుకొని పేద రైతులకు మరియు ప్రజలకు న్యాయం చేయాలనిప్రజాపాలనలో ప్రభుత్వాన్ని, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిఆర్ఓని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని బాధితులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం పేరుతో మోసం

* న్యాయం చేయాలని బాధితుల ఆందోళన




ప్రజాస్ఫూర్తి,ఖమ్మం: ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకొని మోసం చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో పలువురు బాధితులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తమకు న్యాయ చేయాలనీ విజ్ఞప్తి చేశారు. కొట్టి దిలీప్, గుర్రాలపాడు , జడ వినయ్ కుమార్ కొప్పుల మేఘనప్రియలు కొందరు తమను అన్యాయం చేశారాని మొరపెట్టుకున్నారు. కామేపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ భార్య లీలబాయి లతో ఇంకొందరు తమకు, ఇంకొందరు నిరుద్యోగులను ప్రభుత్వ శాఖలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి ఒక్కొరి దగ్గర మూడు లక్షల చొప్పున తీసుకున్నారని ఆరోపించారు. వెంటనే ఉద్యోగాలు ఇప్పిస్తామని భార్యాభర్తలు ఇరువురు కలిసి మమ్ముల్ని నమ్మించి డబ్బులు తీసుకొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలలు గడిచినప్పటికి ఏవిధమైన ఉద్యోగం కల్పించలేదని వాపోయారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు కె.కాలేబు,కొప్పుల దిలీప్ కుమార్,జప వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



(ప్రజాస్ఫూర్తి, యాదాద్రి భువనగిరి) : ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను గురువారం రాత్రి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. హాస్పిటల్ లో సిబ్బంది కొరత ఉందని ఎమ్మెల్యే దృష్టికి డ్యూటీ లో ఉన్నవారు తీసుకు వెళ్లారు. ఎక్స్ రే నిర్వాహకులు లేకపోవడం వలన హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి, ఎక్స్ రే నిర్వాహకుని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా గడువు ముగిసిన ఇంజక్షన్లు లను గుర్తించిన వాటిపై ప్రశ్నించారు. వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి గడువు ముగిసిన మందులను తొలగించాలన్నాలని అయన సూచించారు. ఆ తర్వాత వైద్యం తీసుకుంటున్న రోగులను మందలించి వారి ఆరోగ్య పరిస్థితులను, డాక్టర్లు వైద్యాన్ని ఏరకంగా అందిస్తున్నారు ఆస్పత్రిలో సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,టౌన్ అధ్యక్షుడు ఎజాజ్,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,మాజీ ఎంపీపీ అశోక్,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసిరుద్దీన్, మాసాయిపేట మాజీ వార్డు సభ్యులు కల్లెం విజయ జహంగీర్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబా తదితరులు పాల్గొన్నారు.

## పూలేకు నివాళి అర్పించిన కార్పొరేటర్



(ప్రజాస్ఫూర్తి, శేరిలింగంపల్లి) : శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ లో గల జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు ,సంఘసంస్కర్త, దిగువ కులాల సమాన హక్కుల కొరకు ,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం , మహిళా విద్య కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. భారత దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన జ్యోతిరావు పూలే దంపతులు అని గుర్తు చేశారు. నేటితరం జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, మధు ,మల్లేష్, కృష్ణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, ప్రవీణ్, విక్రమ్, కిరణ్, విద్యాసాగర్, రవీందర్రావు, బాబు, రవి, శ్రీనివాస్, బద్రి, లడ్డు, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకు తరలి వెళ్తున్న కార్యకర్తలకు ఆహారం, వాటర్ బాటిల్స్ అందచేస్తాం

* "మాల మహానాడు రాష్ట్ర నాయకులు ;చేపూరి నరసింహ"

యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి నల్లగొండ మాల మహానాడు కార్యకర్తలకు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జాతీయ రహదారి పక్కన విలేజ్ ఆహారం ఎదురుగా మైదాన ప్రాంతంలో ఆహారపు పొట్లాలు వాటర్ బాటిల్స్ అందిస్తున్నట్టు మాల మహానాడు రాష్ట్ర నాయకులు చేపూరి నర్సింహా తెలిపారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధమని తెలిపారు. 341 ఆర్టికల్ రద్దు చేసే అధికారం సుప్రీంకోర్టు లేదని పార్లమెంటు ఉభయ సభలో చట్టం చేసిన తర్వాత జనాభా ప్రాతిపదికన, జనగణన చేసిన తర్వాతనే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మాలలపై జరుగుతున్న విష



ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి మాలల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సభ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు లక్షలాదిగా తరలి వచ్చి మాలల సింహ గర్జనను విజయవంతం చేసి రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మాలలు ఏకతాటిపై వచ్చారని తెలిపారు. సింహ గర్జన తో హైదరాబాద్ నీలిమయం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎడ్ల లింగస్వామి, యనమల్ల నాగరాజు, ఆవుల గణేష్, కట్టా శంకర్, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్, వల్లబోతు భాస్కర్, సాతిరి సత్యం, సుంకరి హరినాథ్ తదితరులు ఉన్నారు.

## భవిష్యత్తు తరాలు చరిత్రను మరచిపోకుండా చూడాలి

: **బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**



రాజాపేట, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ జాతిపిత కెసిఆర్ చేసిన త్యాగాలు, పోరాటాలు, రాష్ట్ర సాధన భవిష్యత్తు తరాలు చరిత్రను మర్చిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ కోరారు. గురువారం ఆయన రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్ష దివస్ కార్యక్రమానికి తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో రాజపేట మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జరిగె ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుమలేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల తోనే ప్రజా సమస్యల పరిష్కారం

* **బి వెంకట్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), కొత్తగూడెం పట్టణ 8వ మహాసభలు కొత్తగూడెం పట్టణం స్థానిక ప్రగతినగర్ లో జీవి నాగరాజు నగర్, రింగు వెంకటయ్య ప్రాంగణంలో నిర్వహించారు. మహాసభలకు జునుమాల నగేష్, సందకూరు లక్ష్మి, అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టుల తోనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా పునాదిని విస్తరింపజేసేలా, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం లక్ష్యంగా పార్టీ నిర్మాణం పటిష్టం చేయడానికి అన్ని స్థాయిల్లో కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలతో పాలన సాగిస్తున్నాయన్నారు. బిజెపి,గడిచిన పదేళ్ల కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీచేసేందుకు ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని




ఆందోళన వ్యక్తంచేశారు. ధరలు తగ్గించకపోతే మీ సంగతి చూస్తామని సభా వేదిక నుంచి హెచ్చరించారు. ప్రభుత్వ విద్యను అందుబాటులోకి తీసుకు రాకుండా, ఎన్ఇపి పేరుతో కేంద్రం పేదలకు విద్యను దూరం చేయాలని చూస్తోందని విమర్శించారు. మరోవైపు ఉపాధి హామీ నిధుల్లో కోత విధిస్తూ నిర్వీర్యానికి కుట్ర పన్నిందని దుయ్యబట్టారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. భవిష్యత్తులో మహాసభలో కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు తీర్మానాలు చేశారు.

* **కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి : అన్నవరపు కనకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. గ్యారంటీల పేరుతో అధికారం చేతికి ఉంచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ప్రభుత్వ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలం లేని పేదలందరికీ ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, పార్టీ మాజీ కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ జనుమాల నగేష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, కొత్తగూడెం పట్టణ నాయకులు డి వీరన్న, సందుకూరు లక్ష్మి, నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఏఐసిసి ఇంచార్జ్ ని కలిసిన వక్కల గడ్డ



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం : ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీప దాస్ మున్షి ను గురువారం హైదరాబాద్ గాంధీ భవనంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన తమ కుటుంబం సభ్యులు 50 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ సీట్లను మాల ఉప కులాలకు కేటాయించారని అయినా వారి గెలుపు కొరకు తమ కుటుంబం ఎంతో గానో కృషి చేశారని తెలిపారు. మాదిగలకు ఖమ్మం జిల్లాలో ప్రాతినిధ్యం కల్పించవలసిందిగా కోరారు. విద్యార్థి విభాగం నుంచి టీపీసీసీ కార్యదర్శి వరకు అనేక హోదాలో కాంగ్రెస్ పార్టీలో పని చేసానని చెప్పారు . ఏదైనా కార్పొరేషన్ లేదా టీపీసీసీ జనరల్ సెక్రటరీ గా తమ పేరు సిఫారసు చేయవలసిందిగా కోరారు . ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించి కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు .

## శేరిలింగంపల్లి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



(ప్రజాస్ఫూర్తి, శేరిలింగంపల్లి) : సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పి ఏ సి చైర్మన్ ,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది రెండు రోజుల్లో సుమారు 160 మందికి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ వివిధ కాలనీలలో సిసి రోడ్లు, బిటి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ శేర్లింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్న మహా నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం, కాశీనాథ్ యాదవ్, శాస్త్రి కుమారు తదితరులు పాల్గొన్నారు.

# పరేషాన్ లో పదో తరగతి విద్యార్థులు

* ఆకస్మిక నిర్ణయంతో ఆందోళన
* విద్యాసంవత్సరం చివరలో నిర్ణయాలు ఏంటి..?
* మండిపడుతున్న తల్లిదండ్రులు




(ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్ )

ఇంటర్నల్ మార్క్స్ ను ఎత్తివేస్తూ 100 మార్కుల పరీక్ష విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్న నిర్ణయం తో పదో తరగతి విద్యార్థులు పరేషాన్ లో పడ్డారు. విద్యా సంవత్సరంలో ఇప్పటికే ఆరు మాసాలు పూర్తయ్యాయి. సిలబస్ కూడా దాదాపు అన్ని పాఠశాలలో పూర్తయింది. ఎస్ఏ 1 పరీక్ష విధానం పాత పద్ధతిలోనే జరిగింది. మార్చి రెండో వారం నుంచి పదవ తరగతి పరీక్షలు సాధారణంగా ప్రారంభమవుతాయి. అంటే మూడు మాసాలు మాత్రమే పరీక్షలకు గడువుంది. ఇలాంటి సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్ర ఆందోళన వ్యక్తమవుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వంద మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లయితే విద్యార్థులు అందుకు అనుగుణంగా మొదటినుంచి ప్రిపేర్ అయ్యేవాళ్ళు. తీరా పరీక్షల కు సమయం సమీపిస్తుండగా నూతన విధానాన్ని అకస్మాత్తుగా ప్రవేశపెట్టడం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### పూర్తయిన ఇంటర్నల్ ప్రిపరేషన్

ఇప్పటివరకు ఉన్న పరీక్షల విధానంలో 80 మార్కులు రాత పరీక్షకు, 20 మార్కులు ఇంటర్నల్ కు కేటాయిస్తున్నారు. ఇంటర్నల్ మార్కులకు కోసం నాలుగు ఎఫ్ఏ లను విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రతి ఎఫ్ఎలో యాక్టివిటీ, ప్రాజెక్టు వర్క్, రీడ్ అండ్ రిఫ్లెక్షన్ , స్లిప్ టెస్టులు ఉంటాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాలలో ఇప్పటికే విద్యార్థులు ఎంతో నాలుగు ఎఫ్ఏ లను పూర్తి చేశారు. 20 మార్కులు వీటికి కేటాయించే విధానం ఉండడంతో ఎంతో శ్రద్ధగా, వ్యయప్రయాసలకోర్చి చూడ చక్కని పుస్తకాలను ముస్తాబు చేసుకున్నారు. ఇంత చేసిన తమ విలువైన సమయం వృథాగా పోవడం పట్ల విద్యార్థులు మానసిక ఆందోళనకు గురయ్య ప్రమాదం ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

### కార్పొరేట్లకు రెడ్ కార్పెట్

ఇప్పటివరకు ఉన్న గ్రేడింగ్ విధానం తో కార్పొరేట్ల ప్రచారానికి కళ్లెం వేసినట్లు అయింది. భారీ మార్కులతో ప్రచార పటోపాలకు తెరలేపే కార్పొరేట్ విద్యాసంస్థలకు అడ్డుకట్టపడింది. కార్పొరేట్ పాఠశాల ల తో పాటు సాధారణ పాఠశాలలు సైతం గ్రీటింగ్ విధానం వల్ల లబ్ధి పొందారని చెప్పవచ్చు. మార్కులు లేకపోవడంతో రాష్ట్రస్థాయి ప్రథమ, ద్వితీయ స్థానాలంటూ డాంబికాలు లేకుండా పోయింది. కానీ మార్కుల విధానంతో తిరిగి కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం మార్కుల జాతర మొదలుయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

* పునరాలోచించాలి : ట్రస్మా మేడ్చల్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి



పదవ తరగతిలో వంద మార్కుల విధానాన్ని ఈ విద్యాసంస్థల నుంచి కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తే బాగుంటుందని ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యా సంవత్సరం చాలా వరకు పూర్తయిందని, పాత విధానంలోనే విద్యార్థులు ఇప్పటివరకు పరీక్షలకు సన్నద్ధమైనందున కొత్త విధానం గందరగోళం చేసే ప్రమాదం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సంప్రదింపులు జరుపకుండానే నూతన విధానాన్ని తీసుకురావడం అందరికీ ఇబ్బందికరమన్నారు. గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయడం కూడా సమంజసం కాదన్నారు. మార్కుల విధానం వల్ల బడ్జెట్ పాఠశాలలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే నూతన విధానాన్ని అమలు చేయాలని ఆయన విద్యాధికారులను కోరారు.

## దీక్షా దివాస్‌కు కూకట్‌పల్లి నుంచి తరలివెళ్ళాలి

* కోఆర్డినేటర్ సతీష్ అరోరా




(ప్రజాస్ఫూర్తి, కూకట్‌పల్లి) : కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి దీక్షను మొదలుపెట్టిన నవంబర్ 29 ని దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కోరారు. తెలంగాణ వచ్చుడో ... కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29 న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షతో మొదలైన తెలంగాణ ఉద్యమం 9 డిసెంబర్ 2009 రోజున తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల కలల కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే ప్రగతి పథంలో అగ్రగామిగా చరిత్రలో నిలిపారన్నారు.. దీక్షా దివాస్‌ను పురస్కరించుకొని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, కలిసి దుండిగల్ లోగల మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంకు తరలివెళ్ళాలన్నారు. కార్యాలయం వద్ద నిర్వహించే దీక్ష దివాస్ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయాలన్నారు.

## నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో కొండా సురేఖకు కోర్టు సమన్లు

* కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పరువు నష్టం దావా
* నాగార్జున వేసిన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న నాంపల్లి కోర్టు
* డిసెంబర్ 12న విచారణకు హాజరు కావాలని మంత్రికి ఆదేశం



ప్రముఖ నటుడు నాగార్జున పరువు నష్టం కేసులో తెలంగాణ మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. కొండా సురేఖపై కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేసింది. తనపై కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాగార్జున కోర్టులో పరువు నష్టం కేసు వేశారు. దీనిని విచారించిన న్యాయస్థానం పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుంది. మంత్రికి సమన్లు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. ఆరోజు జరిగే విచారణకు మంత్రి హాజరు కావాలని ఆదేశించింది. నాగచైతన్య, సమంత విడాకులపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. ఆమె వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పరువు నష్టం దావా వేశారు. ఈ రెండు కేసుల్లోనూ పిటిషనర్ల వాదనలను కోర్టు రికార్డ్ చేసింది.

## రేపు మరోసారి ఢిల్లీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

* రేపు ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం
* పాల్గొననున్న పార్టీ ముఖ్య నేతలు, కాంగ్రెస్ పాలిత సీఎంలు
* రేవంత్ రెడ్డి వెంట వెళ్లనున్న మంత్రి దామోదర రాజనర్సింహ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

## దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం : కేటీఆర్‌కు సీతక్క సవాల్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.

## ఘనంగా తిరుమలగిరిలో మహాత్మ జ్యోతిభా పూలే వర్ధంతి




తిరుమలగిరి, ప్రజాస్ఫూర్తి : సంఘ సేవకులు,సామాజిక ఉద్యమకారులు మహాత్మ జ్యోతిభా పూలే వర్ధంతి వేడుకలు స్థానిక క్రాస్ రోడ్ నందు పూలే అధ్యయన వేదిక, బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో గురువారం ఘనముగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పూలే అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఎనలేని సేవ చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిభా పూలే అని కొనియాడారు.వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయి ఆయన కోరుకున్న అందరికీ విద్య,సమాన హక్కులు,బానిసత్వం లేని సమాజం కొరకు అందరూ కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాట్లాడుతూ ఆనాడు అగ్రవర్ణాల వారు వృత్తుల పేరుతో సమాజాన్ని విడదీసి వారిని ఆర్థికంగా,సామాజికంగా,విద్యాపరంగా వెనుకబడేసి నిర్బంధాన్నికొనసాగిస్తున్న కాలం లో వారికి ఎదురు తిరిగి సమాజాన్ని చైతన్య పరుస్తూ చదువు ఉంటేనే ప్రశ్నించే తత్వం వస్తుంది అని, చదువుతోనే సమాజం అభివృద్ధిలోకి మారుతుంది అని వాడ వాడలో పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనదే అన్నారు. మహిళలను కూడా భాగస్వామ్యం చేసిన గొప్ప మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జై భారత్ బి సి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి,బి సి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, పిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలబోయిన కిరణ్, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డి శంకర్, బి సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పోరెళ్ళ లక్ష్మయ్య,తిరుమలగిరి పట్టణ అధ్యక్షుడు ముద్దంగుల యాదగిరి, గిలకత్తుల హనుమాన్,మద్దూరి రాములు, వంగరీ సోమకృష్ణ వంగరీ వెంకన్న, పోలబోయిన లింగయ్య, పులిమాటి వెంకన్న,కస్తూరి కృష్ణ, ఎనగందుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- వైద్య శాఖ పరిధిలో అవసరాల గురించి నివేదిక అందించాలి



ప్రజాస్ఫూర్తి,ఖమ్మం : ఖమ్మం:డిసెంబర్ 6న జిల్లాకు రానున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వైద్యారోగ్య శాఖ మంత్రి పర్యటనకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 6న ఉదయం 1030 గంటల వరకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఖమ్మం జిల్లాకు చేరుకొని జిల్లా ఆసుపత్రి , మాతా శిశు సంరక్షణ కేంద్రం సందర్శిస్తారని అన్నారు. ఆస్పత్రి పరిసరాల్లో పారిశుధ్య పనులు, ఆసుపత్రిలో సైన్ బోర్డుల ఏర్పాటు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యరోగ్య శాఖ పని తీరుపై సుదీర్ఘ సమీక్ష ఉంటుందని, ఈ సమావేశానికి వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యశాఖ పరిధిలో జిల్లాకు ఉన్న అవసరాల గురించి ప్రతిపాదనలు రేపటి వరకు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖ పని తీరు, ఆరోగ్య వ్యవస్థ, రోగులకు అందుతున్న సేవలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలన్నారు. జిల్లాలో సీనియర్ సిటిజెన్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవలు, అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల వివరాలను వివరించాలని అన్నారు. వైద్యాధికారులు, వివిధ విభాగాల సిబ్బందితో మంత్రి ఇంటరాక్ట్ అవుతారని కలెక్టర్ తెలిపారు. సమీక్ష తర్వాత భోజన విరామం అనంతరం మంత్రి వైద్య కళాశాల నిర్మాణ స్థలం వద్దకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన కేటీఆర్, హరీశ్ రావు

* ఎదురెదురుగా కూర్చొని భోజనం చేసిన కేటీఆర్, హరీశ్ రావు
* తమకు ఏం కావాలో సర్వర్లను అడిగి తెప్పించుకున్న నేతలు
* సరదాగా మాట్లాడుకుంటూ భోజనం చేసిన నేతలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హైదరాబాద్ బీఆర్ఎస్ భవన్‌లో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. ఈ ఇద్దరు నేతలు టేబుల్‌పై ఎదురెదురుగా కూర్చొని భోజనం చేశారు. తమకు ఏం కావాలో సర్వర్లను అడిగి మరీ తెప్పించుకున్నారు. సరదాగా మాట్లాడుకుంటూ వారు భోజనం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

* మూసీ ప్రాజెక్టుపై వాస్తవాలను దాచి పెడుతోంది: హరీశ్ రావు

మూసీ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని హరీశ్ రావు విమర్శించారు. అంతకుముందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పార్లమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని, ఇది సిగ్గుచేటు విషయమన్నారు. మూసీ ప్రాజెక్టుపై కేంద్రానికి, పార్లమెంట్‌కు ఒకటి చెప్పి... మరొకటి అమలు చేస్తున్నారని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు పార్లమెంటుకు చెప్పారని, ఇది అవాస్తవమన్నారు.

## ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో నాగార్జున సందడి

టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జున ఈరోజు ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో సందడి చేశారు. ఇటీవలే ఆయన ఒక హైఎండ్ లగ్జరీ కారును కొనుగోలు చేశారు. కొత్త కారు రిజిస్ట్రేషన్ కోసం ఆయన ఆర్టీఏ కార్యాలయానికి వచ్చారు. అధికారుల సమక్షంలో ఫొటో దిగి రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేశారు. మరోవైపు, నాగార్జున వచ్చారనే విషయం తెలుసుకుని అక్కడకు పెద్ద సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. నాగార్జునతో సెల్ఫీ దిగేందుకు వారు పోటీ పడ్డారు.

## విహారయాత్రకు వెళ్తున్న బస్సు బోల్తా

**60 మందికి గాయాలు**

**నేషనల్ బ్యూరో:** విహారయాత్రకు వెళ్లిస్తున్న బోల్తా పడింది. ఈ ఘటనలో 60 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకున్నది. ఓ పాఠశాలకు చెందిన విద్యార్థులు గురువారం ఉదయం హంపి, విజయపురకు విహారయాత్రకు వెళ్లారు. కాగా బస్సు కొప్పాల్ లోని గంగావతి సమీపానికి చేరుకోగానే బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు నిదానంగా ఒకవైపు ఒరిగింది. ఈ ఘటనలో మొత్తం 60 మంది విద్యార్థులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## ప్రియాంక అనే నేను

- లోక్‌సభ ఎంపీగా ప్రమాణ స్వీకారం
- కేరళ కసావు చీర ధరించి సభకు..



**నేషనల్ బ్యూరో:** ఇటీవల వయనాడ్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన ప్రియాంకా గాంధీ గురువారం ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. సోదరుడు, ఎంపీ రాహుల్ గాంధీ, ఇతర నేతలు ఆమె వెంట నడిచారు. ఇక ప్రియాంకా గాంధీ కేరళ కసావు చీర ధరించారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో తన సమీప ప్రత్యర్థిపై 4,10,931 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో ఇదే స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన (3.64 లక్షలు) మెజార్టీని ఆమె అధిగమించారు. ఎంపీ హోదాలో మొదటిసారి లోక్‌సభలోకి అడుగు పెట్టారు. వయనాడ్‌లో విజయంతో.. నెహ్రూగాంధీ కుటుంబంలో దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించిన మూడో వ్యక్తిగా ప్రియాంక గుర్తింపు పొందారు.



## ఢిల్లీలో బాంబు పేలుడు

- పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో ఘటన
- భయబ్రాంతులకు గురైన స్థానికులు
- ఖలిస్థానీ ఉగ్రవాదుల హస్తం ఉందా?

**తెలంగాణ బ్యూరో:** ఢిల్లీలో బాంబు పేలుడు ఘటన తీవ్ర కలకలం రేపింది. రోహిణి ప్రాంతంలోని పీవీఆర్ మల్టిపెక్స్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకున్నది. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో స్థా నికులు తీవ్ర భయబ్రాంతులకు గురయ్యారు. కాగా ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటన వెనుక ఖలిస్థానీ ఉగ్రవాదుల హస్తం ఏమైనా ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పేలుడు సంభవించడంతో ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఏరియాలో తనిఖీలు చేస్తున్నారు. పేలుడు ధాటికి ఆ ప్రాంతంలో దట్టమైన పొగ వ్యాపించడంతో పాటు, పాఠశాల గోడ కూలిపోయింది. సమీపంలోని దుకాణాలు, కార్లు దెబ్బతిన్నాయి. అప్పుడు కూడా ఘటనాస్థలంలో తెల్లని పౌడర్‌ను గుర్తించి ల్యాబ్‌కు పంపించారు. దీని వెనక ఖలిస్థానీ హస్తం ఉన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.

## ఢిల్లీలో టెంపరేచర్ డౌన్

- గురువారం 10.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత
- ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 313
- భయం గుప్పిట్లో ప్రజలు

**నేషనల్ బ్యూరో:** ఢిల్లీలో ఓ వైపు కాలుష్యం తీవ్రంగా ఉంటున్న విషయం తెలిసిందే. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మరోవైపు తాజాగా ఉష్ణోగ్రతలు కూడా అత్యంత తక్కువగా నమోదవుతున్నాయి. చలికాలం కావడంతో టెంపరేచర్ డౌన్ అయ్యింది. గురువారం ఢిల్లీలో 10.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. వాయువ్య దిశ నుంచి వీస్తున్న గాలులే ఉష్ణోగ్రతలు తగ్గడానికి కారణమని ఐఎండీ తెలిపింది. శుక్రవారం నాటికి 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం ఢిల్లీ వాసులు చలి తీవ్రతకు గజగజ వణుకుతున్నారు. చలికి తోడు ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో కాలుష్య స్థాయిలు కూడా అధికంగానే ఉన్నాయి.





## బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన భారత్

- అణ్వాయుధ సామర్థ్యం గల క్షిపణి పరీక్ష విజయవంతం
- 3500 కిలోమీటర్ల ప్రయాణించే సామర్థ్యం

**నేషనల్ బ్యూరో:** అణ్వాయుధ సామర్థ్యం గల బాలిస్టిక్ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. జలాంతర్గామి నుంచి ఆ క్షిపణిని పరీక్షించారు. సుమారు 3500 కిలోమీటర్ల దూరం ఆ మిస్సైల్ ప్రయాణించగలదు. ఐఎన్ఎస్ అరిఘాత్ సబ్‌మెరైన్ నుంచి అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించారు. కే4 మిస్సైల్ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్టు భారత్ తెలిపింది. అయితే ఈ మిస్సైల్ వ్యవస్థకు చెందిన మరిన్ని పరీక్షలను నేవీ నిర్వహించనున్నది. భారత నౌకాదళంలో అణ్వాయుధ సామర్థ్యం కలిగిన.. ఐఎన్ఎస్ అరిహంత్, అరిఘాట్ జలాంతర్గాములు ఉన్నాయి.

## పెద్దల సభ ప్రతిష్ఠను దిగజార్చొద్దు

- ప్రతిపక్ష సభ్యుల తీరుపై
- రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ కర్ ఆగ్రహం
- అదానీపై చర్చకు పట్టుబడుతున్న విపక్షం



**నేషనల్ బ్యూరో:** పెద్దల సభ ప్రతిష్ఠను సభ్యులు దిగజార్చవద్దని రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ సూచించారు. గత రెండ్రోజులుగా పార్లమెంటు ఉభయ సభలు అదానీ అంశం విషయంలో అట్టుడుకుతున్నాయి. అదానీమీద అమెరికా కేసులు నమోదు చేయడంతో దుమారం రేగిన విషయం తెలిసిందే. ఈ అంశం మీదే చర్చలు జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అందుకు అధికార పక్షం ఒప్పుకోకపోవడంతో వివాదం చెలరేగుతోంది. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి. గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి రాధిక**

**దౌల్తాబాద్:** రైతులకు నాసిరకం, కాలం చెల్లిన విత్తనాలు ఎరువులను విక్రయించకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులను మాత్రమే ఫర్టిలైజర్ దుకాణ యజమానులు విక్రయించాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి, అంకిరెడ్డిపల్లి,ఎల్కల్ గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో రైతులు విత్తనాలు కానీ ఎరువులు కానీ కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు.విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయాలు జరిపితే ఉపేక్షించేది లేదన్నారు. విత్తనాలు, పురుగుల మందులు, ఎరువుల స్టాక్ రిజిస్టర్ విధిగా నిర్వహించాలన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈఓ లు పాల్గొన్నారు.





## గిరిజన గురుకుల పాఠశాలలో తహసీల్దార్ తనిఖీ

**కంగ్టి:** గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్ అన్నారు. గురువారం కంగ్టి మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో అందించాలని అన్నారు. విద్యార్థులకు వడ్డించేందుకు అవసరమయ్యే సామాగ్రి విషయంలో నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసి భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థుల అందించే భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు. మెను ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలన్నారు. అనంతరం స్టోర్‌రూరలో బియ్యం, కూరగాయలు, పప్పు, ఇతరత్రా వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ కుమార్,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి



**హత్నూర:** హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో మహత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి గురువారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా సమీపంలో నస్తీపూర్ గ్రామం సమీపంలోని ప్రభుత్వ హాస్టల్ లో మహత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కోన్యాల వెంకటేశం, బీఎస్పీ నాయకుడు శాంతయ్య, బిఆర్ఎస్ నాయకుడు ఇబ్రహీం అలీ మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా, పేదలకు విద్య అందాలనే లక్ష్యంతో పని చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని అన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు మారుతి రాజు, శ్రీశైలం గౌడ్, రఫీక్ పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నెక్కొండ:** మానవ మనుగడకు పశు పక్షజాతులకు చెట్లే మూలాధారమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని తెలంగాణ సెంటర్లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సర్వాయి పాపన్న విగ్రహం ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి చేతుల మీదుగా గుండ్రపల్లి గ్రామం వాస్తవ్యులు వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి మొక్క నాటించారు. సమ్మయ్య చేసే సేవ భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని సమ్మయ్యను అభినందించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ రావుల మహేందర్ రెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి చల్లా పాపిరెడ్డి కుసుమ చెన్నకేశవులు బొమ్మెర శ్రీనివాస్ గౌడ్ బిక్షం యాకాంతం తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

- ఏడాది గడవకముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్ రావు



**వికారాబాద్ :** ఏబీవీపీ వికారాబాద్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్ రావు మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ ఐ ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఒకే ఏడాదిలోనే 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు వారు మృత్యుని జయించి బతికారు ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది. మధ్యానికి మంత్రి ఉండగానే విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం అసలు పట్టించుకోవడం లేదన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు. ఎక్కడైనా ఏమైనా సంఘటన అధికారులు అస్సలు స్పందించడం లేదన్నారు. విద్యార్థులు ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పద్దా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ మహేష్ శివ ప్రసాద్ తేజ రామకృష్ణ ప్రవీణ్ బాలకృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న మహిళలు

**మానకొండూర్:** మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో మహిళలు గురువారం మూడు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్ గ్రామాలకు చెందిన ట్రాక్టర్లు మానేరు వాగు నుంచి రాత్రి, పగలు తేడా లేకుండా పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు అతి వేగంగా వెళుతున్నాయని, ట్రాక్టర్లు వేగంగా వెళుతుండటంతో దుమ్ము ఇళ్లపై పేరుకుపోతోందని, వంట గదుల్లో ఉన్న తిను బండారాలపై దుమ్ము పడి తినలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ల శబ్దంతో రాత్రుళ్లు నిద్రపట్టడం లేదని మహిళలు వాపోయారు. దుమ్ముతో అనారోగ్యాల పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని మహిళలు ఆరోపించారు. పోలీసులు ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.



## ఎంఐఎం జిల్లా ఇన్‌చార్జ్‌ను కలిసిన ఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు

**నారాయణఖేడ్:** ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్‌ను నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ గురువారం మర్యాదపూర్వకంగా కలసి నారాయణఖేడ్ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నారాయణఖేడ్‌లో ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్ నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ నే సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు చాంద్ పాషా, అబ్దుల్ జబ్బార్, షేక్ అంజేద్, సల్మాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ లిస్ట్ ఫిర్యాదు పై డీఎల్పీఓ విచారణ

**హత్నూర:** హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ఓటరు లిస్టులో అవకతవకల గురించి సంగారెడ్డి జిల్లా డీఎల్పిఓ అనిత గురువారం విచారణ చేపట్టారు. గ్రామపంచాయతీలో సంబంధించిన ఓటర్ జాబితాకి సంబంధించి వారి వినతులు సమర్పించారు. కొంతమంది వ్యక్తులు వారి అనుకూల ఓటర్లను స్థానిక వార్డులకు సంబంధం లేని వారిని వివిధ వార్డులలో మార్చడం వల్ల ఈ సమస్య వచ్చిందని డిఎల్పిఓ కి వివరించారు. ఈ విషయానికి సంబంధించిన ఫిర్యాదుదారులు మాజీ వార్డ్ సభ్యుడు వెంకటేష్ గౌడ్, నాగరత్నం గౌడ్, రాజేష్ కు డీఎల్పీఓ అనిత విచారణ జరిపి తగు న్యాయం చేయమని కోరారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ అనిత మాట్లాడుతూ విచారణలో తెలుసుకున్న విషయాలను డిపిఓ గారికి నివేదిక అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యూసుఫ్, పంచాయతీ సెక్రటరీ పల్లె బాలరాజ్, మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు యం డి అజీజ్ , కొన్యాల సతీష్ , కిషన్ గౌడ్, ఇబ్రహీం అలీ, అజ్మత్ అలీ, అబేద్ అలీ, అరిగే సాయి, ఈశ్వర్, ప్రసాద్, నర్సింలు పాల్గొన్నారు.



# టీనేజ్ పిల్లలను ఇలా పెంచండి..!



**మన సమాజంలో తల్లిదండ్రులు పెరుగుతున్న వయస్సులో వచ్చే మార్పులు గురించి సరిగ్గా చెప్పరు. అయితే, ఇదే అతి పెద్ద తప్పు. ప్రతి వయస్సు పిల్లలకు కొత్తది. వయసు పెరిగే కొద్దీ శరీరంలో మార్పులు వచ్చినప్పుడు ఆందోళన చెందుతారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూర్చోబెట్టి యుక్తవయస్సు గురించి చెప్పాలి. ప్రతి పేరెంట్ అబ్బాయిలను కూర్చోబెట్టి గడ్డం, మీసాలు, గొంతులో మార్పు, యవ్వనంలో కలిగే కోరికలు గురించి చెప్పాలి. అదేవిధంగా ఆడపిల్లలకు పీరియడ్స్ గురించి చెప్పాలి. ఇలా చేయడం వల్ల వారు ఆకస్మిక మార్పులకు భయపడరు.**

మన సమాజంలో తల్లిదండ్రులు పెరుగుతున్న వయస్సులో వచ్చే మార్పులు గురించి సరిగ్గా చెప్పరు. అయితే, ఇదే అతి పెద్ద తప్పు. ప్రతి వయస్సు పిల్లలకు కొత్తది. వయసు పెరిగే కొద్దీ శరీరంలో మార్పులు వచ్చినప్పుడు ఆందోళన చెందుతారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూర్చోబెట్టి యుక్తవయస్సు గురించి చెప్పాలి. ప్రతి పేరెంట్ అబ్బాయిలను కూర్చోబెట్టి గడ్డం, మీసాలు, గొంతులో మార్పు, యవ్వనంలో కలిగే కోరికలు గురించి చెప్పాలి. అదేవిధంగా ఆడపిల్లలకు పీరియడ్స్ గురించి చెప్పాలి. ఇలా చేయడం వల్ల వారు ఆకస్మిక మార్పులకు భయపడరు.

**ప్రశాంతంగా సలహాలు ఇవ్వండి..**

టీనేజ్ పిల్లలు ఎవరి మాట వినడానికి ఇష్టపడరు. వారు చేసిందే కరెక్ట్ అనుకుంటారు. దీంతో తల్లిదండ్రులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తారు. తల్లిదండ్రుల మాట వినరు. ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు వారిని తిట్టకూడదు లేదంటే కొట్టకూడదు. తల్లిదండ్రులు కూడా వారి వయసుకు వచ్చారని అర్థం చేసుకోవాలి. అందుకే వారితో ప్రశాంతంగా కూర్చొని మంచి సలహాలు ఇవ్వండి. అంతేకానీ మీ నిర్ణయాల్ని వారిపై బలవంతంగా రుద్దకండి. ఏదైనా సరే వారికి ప్రేమగా వివరించండి.

**పిల్లలను గౌరవించడం, వారి మాట వినడం..**

తల్లిదండ్రులు తమ పిల్లలను గౌరవించడం కూడా చాలా ముఖ్యం. పిల్లలకు సొంత వ్యక్తిత్వం ఉంటుంది. టీనేజ్ పిల్లలకు కూడా కొన్ని ఇష్టాలు, అయిష్టాలు ఉంటాయి. అందుకే వారు చెప్పే ప్రతిదాన్ని ప్రశాంతంగా వినండి. చాలా సార్లు పిల్లలు తెలిసి లేదా తెలియక కొన్ని తప్పులు చేస్తారు. కొన్ని సార్లు మంచి పనులు కూడా చేస్తారు. అందుకే వారి ఏది చేసినా జాగ్రత్తగా పరిశీలించండి. తప్పుడు దోవలో పోతే వారిని సరిదిద్దండి. మంచి పనులు అయితే వారిని ప్రోత్సహించండి. పిల్లలకు గౌరవం లభిస్తే, వారు కూడా తల్లిదండ్రుల్ని గౌరవిస్తారు. ప్రతి పని చేసేలా వారిని ప్రేరేపించాలి. పిల్లలు ఏదైనా అడిగినప్పుడు.. ప్రశాంతంగా వారి ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి.

**మంచి నేర్పండి..**

ప్రతి ఒక్కరూ పిల్లలను పైలట్, ఇంజనీర్, డాక్టర్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కావాలని కలలు కంటుంటారు. అయితే, వారిని మంచి మనుషులుగా మార్చడంలో కూడా శ్రద్ధ పెట్టాలి. చిన్నతనం నుంచే వారికి కొన్ని మంచి పనులు నేర్పండి. దానధర్మాల చేయడం, పేదలకు వారి చేతుల మీదుగా కొన్ని వస్తువుల్ని పంచి పెట్టడం, మంచి పని కోసం విరాళాలు సేకరించడం ఇలా పనులు చేయించాలి. జంతువులు, పెద్దల పట్ల మంచిగా మెలిగేలా వారికి నేర్పించండి. చిన్న చిన్న పనులే వారిలో దయ, మానవత్వాన్ని పెంచుతాయి.

**ఒంటరిగా వదిలేయకండి..**

ఈ వయసులో టీనేజ్ పిల్లలు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. అయితే వారిని ఒంటరిగా వదిలిపెట్టకూడదు. వారిని ఏదో ఒక పనిలో బిజీగా ఉంచండి. ఇంటి పనులు చేయించడం.. బయటి నుంచి ఏదైనా వస్తువు తీసుకురమ్మనడం లాంటి పనులు చేయించండి. చాలా మంది తల్లిదండ్రులు అమ్మాయిలతో ఇంటి పనులు చేయిస్తారు. కానీ అబ్బాయిలను ఏ పని చేయమని అడగరు. అలా చేయడం తప్పు. అబ్బాయిలు కూడా బాధ్యతగా ఉండాలి. వాళ్లు కూడా ఆడపిల్లల్లా ప్రతి పని చేయగలగాలి.

**నైపుణ్యాలపై శ్రద్ధ పెట్టండి..**

ప్రతి పిల్లల్లో ఖచ్చితంగా ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. తల్లిదండ్రులు దాన్ని బయటకు తీసి సాన బెట్టాలి. పిల్లలకు ఎందులో టాలెంట్ ఉందో అందులో ముందుకు సాగేలా ప్రోత్సహించండి. వారికి ఎలాంటి నైపుణ్యాలు లేకపోయినా చింతించకండి. వారికి నచ్చిన విధంగా నైపుణ్యాలను నేర్పించండి. సంగీతం, నృత్యం, పెయింటింగ్, స్విమ్మింగ్, క్రీడలు ఏదైనా సరే ఎంకరేజ్ చేయండి. ఇది పిల్లల నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. వాస్తవానికి, పిల్లలు కౌమారదశలో ప్రతికూలతకు గురవుతారు. కానీ నైపుణ్యాలు వారి ఆలోచనలను సానుకూలంగా చేస్తాయి.

**డబ్బు విలువ నేర్పండి..**

తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతి కోరికను తీర్చడం చాలా ముఖ్యమనుకుంటారు. అయితే, ఇలా చేస్తే వారు డబ్బుకు విలువ ఇవ్వరు. పిల్లలకు చిన్నతనం నుంచే డబ్బు విలువ నేర్పించడం చాలా ముఖ్యం. వారు అడిగే ప్రతి డిమాండ్‌ను నెరవేర్చాల్సిన అవసరం లేదు. వారికి నెలకు సరిపడా పాకెట్ మనీ ఇవ్వండి. అందులోనే అన్ని ఖర్చులు ప్లాన్ చేసుకోమని చెప్పండి. అంతేకాకుండా డబ్బుల్ని పొదుపు చేయమని కూడా చెప్పండి. ఖర్చుల్ని స్వయంగా ప్లాన్ చేసుకుంటే వారికి డబ్బు విలువ తెలుస్తుంది. టీనేజ్ పిల్లలకు బ్యాంకింగ్, ద్రవ్యోల్బణం గురించి తెలిసేలా చెప్పండి.

గమనిక..ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. వ్యక్తుల ప్రవర్తనను బట్టి ఫలితాలుంటాయి. వీటిని పాటించేముందు.. సంబంధిత నిపుణుడిని సంప్రదించడం శ్రేయస్కరం.

# కాకర.. ఇమ్యూనిటీ బూస్టర్



**కాకరకాయ.. ఇది చేదు రుచికి ప్రసిద్ది చెందింది. చేదు రుచి ఉన్నప్పటికీ, మంచి పోషకాలతో నిండి ఉంటుంది. అలాగే అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాకరకాయ పోషకాల శక్తి కేంద్రం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడం నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ చేదు కూరగాయలను మీ ఆహారంలో చేర్చడం వల్ల మీ మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి అది అందించే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందండి.**



కాకరకాయ.. ఇది చేదు రుచికి ప్రసిద్ధి చెందింది. చేదు రుచి ఉన్నప్పటికీ, మంచి పోషకాలతో నిండి ఉంటుంది. అలాగే అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాకరకాయ పోషకాల శక్తి కేంద్రం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడం నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ చేదు కూరగాయలను మీ ఆహారంలో చేర్చడం వల్ల మీ మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి అది అందించే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందండి.

కాకరకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ విటమిన్లు ఎ, సి, కె వంటి ముఖ్యమైన పోషకాలు, అలాగే ఐరన్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి.

ఇది డైటరీ ఫైబర్ మంచి మూలం. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. ఈ పోషకాలు వివిధ శారీరక విధులకు మద్దతు ఇవ్వడంలో అలాగే మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కాకరకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడానికి, వాపును తగ్గించడానికి సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి అలాగే దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి యాంటీఆక్సిడెంట్లు చాలా అవసరం. కాకరకాయ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని, అలాగే ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరుస్తుందని తేలింది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి విలువైన ఆహారంగా మారింది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడే ఇన్సులిన్ ప్రభావాలను అనుకరించే సమ్మేళనాలను కూడా కలిగి ఉంటుంది.

కాకరకాయలో కేలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గించే ఆహారంలో అద్భుతమైన అదనంగా ఉంటుంది. ఫైబర్ కంటెంట్ మీకు ఎక్కువసేపు కడుపు నిండుగా అనిపించడానికి సహాయపడుతుంది.

అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. ఆరోగ్యకరమైన, స్థిరమైన మార్గంలో బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. సమృద్ధిగా ఉండే విటమిన్లు, ఖనిజాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి అలాగే ఇన్ఫెక్షన్లను నివారించడానికి సహాయపడతాయి.

దీని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని హానికరమైన వ్యాధికారక కారకాల నుండి రక్షించడంలో మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా పాత్ర పోషిస్తాయి. కాకరకాయలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తి, చర్మ ఆరోగ్యానికి అవసరం. ఇది మొటిమలను తగ్గించడానికి, చర్మ ఆకృతిని మెరుగుపరచడానికి అలాగే క్రమం తప్పకుండా సేవించినప్పుడు యవ్వన ప్రకాశాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. కాకరకాయలోని పీచు పదార్థం క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడం, మలబద్ధకాన్ని నివారించడం ద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన గట్ ఫ్లోరాను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. ఇది మొత్తం జీర్ణ ఆరోగ్యానికి కీలకం.



# ఏది క్రష్.. ఏది లవ్



క్రష్, లవ్ ఈ రెండు పదాలకు తేడా లేకుండా పోయింది. యువత తాము ప్రేమలో పడుతున్నారా? లేదంటే అతడు/ఆమె అంటే క్రష్ ఉందా? అన్న విషయం పట్టించుకోకుండా ముందుకు సాగుతున్నారు. దీనివల్లే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. బ్రేకప్స్ అవుతున్నాయి. అసలు క్రష్ అంటే ఏంటి? లవ్ అంటే ఏంటి? ఈ కథనంలో తెలుసుకుందాం..

మనం నిజంగా ప్రేమిస్తున్నాం లేదంటే ఆకర్షితులవుతున్నామా అని కన్ఫూజన్‌లో ఉంటాం. చాలా మంది యువత కేవలం అందం, డబ్బుకే ఆకర్షితులవుతున్నారు. కేవలం వాటిని చూసి మాత్రమే ప్రేమిస్తున్నారు. చాలా మంది అదే ప్రేమ అనుకుంటున్నారు. మనం ప్రేమించే అమ్మాయి/ అబ్బాయి గుణాలు ఎలాంటివి, మంచివారేనే అన్న విషయాలు పట్టించుకోవడం లేదు. మనం నిజంగానే ప్రేమిస్తున్నామా లేదంటే ఆకర్షణకు గురవుతున్నామా కచ్చితంగా తెలుసుకోవాలి. మీరు కూడా ఇదే గందరగోళంలో ఉంటే కొన్ని సంకేతాల ద్వారా మీరు ప్రేమిస్తున్నారా లేదా క్రష్ మాత్రమే చేస్తున్నారా అని తెలుసుకోవచ్చు. క్రష్ అనేది ఒకరి లుక్స్, స్టైల్ లేదా ప్రత్యేకమైన అలవాటు కారణంగా జరిగే ఆకర్షణ. ఈ ఆకర్షణ కొద్ది కాలం పాటు కొనసాగుతుంది. అయితే, రాను రాను ఇది క్షీణిస్తుంది. ఒకరిపై కాకుండా మరొకరి స్టైల్, లుక్స్, అందం కూడా మీరు ఆకర్షితులవుతుంటే అది క్రష్ మాత్రమే అని గుర్తించుకోవాలి.

ని రొ ర్

అద్భుతమైన అనుభూతి. ప్రేమలో డబ్బు, స్టైల్, లుక్స్ వంటివి ఉండవు. ఒకరి కోసం మరొకరు నిలబడతారు. ప్రతి కష్టంలో తోడుగా ఉంటారు. ఒకరికి ఎవరిపైనైనా ప్రేమ ఉంటే, ఎప్పుడూ వారి గురించి మాత్రమే ఆలోచిస్తారు. వేరే ఆలోచనలు రావు. ప్రతి క్షణం అతడు లేదా ఆమెను కలవాలనే తపన ఉంటుంది. ప్రేమలో పడినప్పుడు ఆ అనుభూతి కొత్తగా ఉంటుంది. ప్రతి క్షణం ఆ వ్యక్తితో కలిసి జీవించాలనే కోరిక ఉంటుంది. భవిష్యత్తులోని ప్రతి ఆనందాన్ని తనతో పంచుకోవాలనే ఆశ ఉంటుంది. ఆకర్షణలో తాత్కాలిక కోరికలు మాత్రమే ఉంటాయని గుర్తించుకోవాలి.

మనకు ఒకరిపై క్రష్ ఏర్పడితే.. సాధారణంగా వారి దూరంగా వెళ్లినప్పుడు వేరే వారి మీద మనసు మళ్లుతుంది. అదే ప్రేమలో ఉంటే అలా జరగదు. ప్రేమించిన వ్యక్తి దూరంగా ఉన్నా సరే ఆలోచనలన్నీ అతను లేదా ఆమెపైనే ఉంటాయి. వారిని ఎప్పుడెప్పుడూ కలుస్తామా అన్న ఆశ ఉంటుంది. అదే ఆకర్షణ అయితే ఇలాంటి అనుభూతులు ఏం ఉండవు. వీళ్లు కాకపోతే ఇంకొకరు అనే మైండ్ సెట్ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. క్రష్

అ ఋ ద్వేగ

పాటు మనకబారుతున్న అనుభూతి అని అర్థం. ఉదహరణకు ఒకరి మీద క్రష్ ఉంటే.. కాలం మారేకొద్ది వారిపై ఆలోచనలు మారుతాయి. కొత్త వ్యక్తులపై ధ్యాస పోతుంది. అదే ప్రేమలో మాత్రం.. ఇలాంటివి ఉండవు. ప్రేమ అనేది కాలక్రమంలో కూడా ప్రకాశవంతంగా మండే అగ్ని లాంటిది. ఎన్ని కష్టాలు వచ్చినా.. ఎవరు ఎన్ని చెప్పినా ప్రేమ అనే భావన చాలా బలంగా ఉంటుంది. మీరు ప్రేమించే వారి కన్నా అందమైన లేదా డబ్బున్న వారు కనబడిన కూడా ఈ భావన అలాగే ఉంటుంది. ఎవరితోనైనా క్రష్‌లో ఉన్నప్పుడు వారిలో లోపాలు కనిపించవు. వారు మనక్కు కరెక్ట్ అన్న భావన ఉంటుంది. రాను రాను పూర్తి నిజం తెలుస్తుంది. ప్రతి విషయంలో కూడా లోపం వెతుకుతారు. నిజమైన ప్రేమలో అలా ఉండదు. ప్రేమించిన వారి లోపాల్ని పూర్తిగా అంగీకరిస్తారు. ప్రేమించిన వారి పరిమితుల్ని అర్థం చేసుకుంటారు. వారికి కష్టకాలంలో కూడా సాయం చేయడానికి ముందుకు వస్తారు. అదే క్రష్ అయితే ఇలాంటివి ఏం పట్టించుకోరు.

# కేటీఆర్ పై రఘునందన్ తీవ్ర వ్యాఖ్యలు

తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసికట్టుగా పనిచేస్తున్నాయంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా మండిపడ్డారు. కేటీఆర్ ట్వీట్ ను రీట్వీట్ చేస్తూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. తామే కనుక కాంగ్రెస్ తో కలిసిపోయి ఉంటే ఇప్పుడు ఇలా ట్వీట్లు పెడుతూ ఉండేవాడివి కాదు, చర్లపల్లి జైలులో చిప్పకూడు తింటూ ఉండేవాడివని అన్నారు. కేటీఆర్ పనికిమాలిన స్టేట్ మెంట్లు చూస్తుంటే అధికారంతో పాటు ఆయన తన మెదడును కూడా కోల్పోయినట్లు ఉందని ఎద్దేవా చేశారు.

అధికారంలో ఉన్న పదేళ్లలో అన్ని శాఖల్లో వేలు పెట్టి తెలంగాణ ఆర్థిక, విద్య, వైద్య వ్యవస్థలను కేటీఆర్ చిన్నాభిన్నం చేశాడని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. రాజకీయాలు ఎలా చేయాలో కేటీఆర్ లాంటి వారి దగ్గర నేర్చుకోవాల్సిన దౌర్భాగ్యం తమకు పట్టలేదన్నారు. రాజకీయం ఎలా చేయాలో, ప్రజా సమస్యలను ఎలా పరిష్కరించాలో ఆయనకు తెలిసి ఉంటే చేతిలో ఉన్న అధికారం కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదన్నారు. కేటీఆర్ ను నమ్మి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కేసీఆర్ ప్రస్తుతం ప్రజలకు ముఖం చూపించలేక ఫాంహౌస్ కే పరిమితమయ్యాడని రఘునందన్ రావు చెప్పారు.







## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

- కాజీపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఫైర్ యాక్సిడెంట్
- భయంతో కార్మికుల పరుగులు

**తెలంగాణ బ్యూరో:** సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జిల్లాలోని జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలోని అరోరా లైఫ్‌సైన్స్ పరిశ్రమలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. ఎంబీ2 బ్లాక్‌లోని రియాక్టర్లలో సాల్వెంట్ మిక్సింగ్ జరుగుతుండగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రియాక్టర్ పేలుడుతో ఇండస్ట్రియల్ పార్కు ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

# ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే నిర్బంధమా?

## బీఆర్ఎస్వీ నాయకులను వెంటనే విడుదల చేయాలి

- ఏడాది పాలనలో అంతా అస్తవ్యస్తం
- గురుకులాలపై తల్లిదండ్రులకు నమ్మకం పోతున్నది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భయానక పరిస్థితులు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గురుకుల విద్యార్థులు భయం భయంగా బతుకుతున్నారన్నారు. వాళ్ల తల్లిదండ్రులకు సైతం సర్కారు బడుల మీద నమ్మకం పోతున్నదని చెప్పారు. విద్యార్థుల కోసం గొంతెత్తితే బీఆర్ఎస్వీ నాయకులను అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ట్వీట్ చేశారు. వెంటనే అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలను విడుదల చేయాలని కోరారు. బుధవారం అరెస్టు చేసి ఇప్పటికీ తమ విద్యార్థి నాయకుల జాడ చెప్పకుండా రాత్రంతా తిప్పుతారా అని ప్రశ్నించారు. వాళ్లను వెంటనే విడుదల చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. బడిపిల్లలకు బాసటగా నిలిస్తే అరెస్ట్ చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగుల అన్నం పెడుతున్నారని ప్రశ్నిస్తే కేసులు పెడ్తారా అని విమర్శించారు.



గురుకుల సమస్యలపై, విద్యార్థుల ఆత్మహత్యలు, పిల్లల మరణాలపై గళమెత్తితే గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు. మా బీఆర్ఎస్వీ నాయకులు గురుకుల బాట పాడుతాం అంటే అడ్డుకుంటారా అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అరెస్టు చేసిన వానికి తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, జడ్పీ స్కూళ్లల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ వద్ద బీఆర్ఎస్వీ నేతలు బుధవారం మెరుపు ధర్నా చేశారు. గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సహా విద్యార్థి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటిదాకా వారి జాడ తెలియడం లేదు.

# విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలి

## పౌష్టికాహారం అందజేయాలి

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదు
కలెక్టర్లు నిత్యం తనిఖీలు చేయాలి
సీఎం రేవంత్ ఆదేశాలు



**తెలంగాణ బ్యూరో:** ఇటీవల నిత్యం రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరుగుతున్న విషయం తెలిసిందే. మాగనూరు జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఓ విద్యార్థి ప్రాణలు కోల్పోయాడు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బద్నాం అయ్యింది. కాగా ఈ ఘటనపై తాజాగా ముఖ్యమంత్రి స్పందించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటనలో కీలక ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని అధికారులకు రేవంత్ ఆదేశించారు. పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలన్నారు. 'విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి. మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచాం. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేసేందుకు యత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యులైన వారిపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలి. వదంతులతో భయాందోళనలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల్లోంచి తొలగించేందుకూ వెనుకాడబోం'' అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.



# హాస్టళ్లు ఎంతో బాగున్నాయి

- బీఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాలనలోనే మంచి ఫుడ్
- విద్యార్థుల మీద కొందరు రాజకీయాలు చేస్తున్నారు
- ఎప్పటికప్పుడు గురుకులాలను తనిఖీ చేయాలి
- హాస్టళ్లు మరింత శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి: మంత్రి పొన్నం

**తెలంగాణ బ్యూరో:** బీఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాలనలోనే ప్రభుత్వ బడులు, గురుకుల పాఠశాలలు మెరుగ్గా ఉన్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కొంతమంది కావాలనే ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తాను విద్యార్థి నాయకుడిగా పనిచేశానని.. విద్యార్థుల సమస్యల మీద అవగాహన ఉందని చెప్పారు. గురువారం ఆయన సిద్దిపేటలో పర్యటించారు. జ్యోతిబాపూలే గురుకులాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. కిచెన్, ఆహార పదార్థాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణ గురుకులాలు, హాస్టళ్లలో గతం కంటే మెరుగైన విధంగా వసతులు ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అనవసరంగా ఈ అంశాన్ని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు.

# అయ్యప్ప స్వాములకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలా?

- తొర్రూరులో స్వాముల ఆందోళన
- ఆర్టీసీ డిపోముందు స్వాముల ధర్నా

**తెలంగాణ బ్యూరో:** అయ్యప్ప స్వాములకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తారా ? అంటూ అయ్యప్ప మాలదారులంతా కలిసి ఆందోళనకు దిగిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో చోటు చేసుకున్నది. ఆర్టీసీ డిపోలో అయ్యప్ప స్వామి మాల ధరించి డ్రైవర్ గా పనిచేస్తున్న ఉద్యోగికి నాగరాజు రోజువారి లాగా ఆర్టీసీ డిపోలో డ్యూటీకి వచ్చే డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. అయ్యప్ప మాల ధరించిన ఆర్టీసీ డ్రైవర్ నాగరాజుకు కూడా ఆర్టీసీ అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేశారు. అయితే తను అయ్యప్ప మాల ధరించానని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయవద్దని డ్రైవర్ నాగరాజు ఎంత చెప్పినా ఆర్టీసీ అధికారులు వినలేదు. అయినా ఆర్టీసీ అధికారులు అయ్యప్ప మాల ధరించిన డ్రైవర్ నాగరాజుకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేశారు. దీంతో విషయం తెలుసుకున్న అయ్యప్ప స్వామి



భక్తి మండలి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేపట్టారు.

# మోడీని చంపేస్తాం

- ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు మహిళ ఫోన్ఇ

**తెలంగాణ బ్యూరో:** ప్రధాని మోడీని చంపేస్తామంటూ ఓ మహిళ ముంబై ట్రాఫిక్ పోలీసులకు కాల్ చేసింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గురువారం ఉదయం ఓ మహిళ ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు కాల్ చేసింది. మోడీని చంపేందుకు ప్లాన్ చేసినట్టు తెలిపింది. ఇందుకోసం ఆయుధం కూడా సిద్ధంగా ఉందని వెల్లడించింది. ఈ కాల్ కేవలం ఆకతాయి మహిళ చేసిందా? నిజంగానే ఏదైనా కుట్ర ఉందా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల విమానాశ్రయాలకు వరసగా బెదిరింపు కాల్స్ వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం.

# సీఎం సహా సగం శాఖలు బీజేపీ వద్దే?

అతి త్వరలో కొలువు దీరనున్న మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం

- శివసేనకు 12, ఎన్సీపీకి 9 శాఖలు
- శివసేన, ఎన్సీపీకి చేరే డిప్యూటీ సీఎం?
- ఉత్కంఠకు తెర.. మోడీ నేతృత్వంలో కీలక సమావేశం

**తెలంగాణ బ్యూరో:** మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ వీడినట్టే కనిపిస్తోంది. ఏక్ నాథ్ షిండే ముఖ్యమంత్రి పోస్ట్ విషయంలో బెట్టు వీడటంతో ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం దాదాపు సుగమం అయ్యింది. ముఖ్యమంత్రి పదవి సహా సగం మంత్రి పదవులు బీజేపీ తీసుకోబోతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. మొత్తం 43 మంది మంత్రులతో కొత్త ప్రభుత్వం కొలువు దీరబోతున్నది. శివసేనకు 12, ఎన్సీపీకి 9 బెర్తులు ఖరారు కాబోతున్నట్టు సమాచారం. శివసేనకు, ఎన్సీపీకి డిప్యూటీ సీఎం పదవులు ఇవ్వబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఎంపిక, ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, బీజేపీ అధిష్ఠానం తీసుకునే



నిర్ణయమే ఫైనల్ అని షిండే ప్రకటించడంతో.. ఇక ఫడ్నవీస్ సీఎం అవడం ఖరారైనట్లు సమాచారం. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులతోపాటు 12 కేబినెట్ బెర్త్‌లను శివసేనకు ఇచ్చే చాన్స్ ఉందని సమాచారం. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి మంత్రివర్గంలో తొమ్మిది శాఖలు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 30న గానీ, వచ్చే నెల 1నగానీ కొత్త ప్రభుత్వం కొలువుదీరే అవకాశముంది.

# ఓడినా బుద్ధి రాలే..!

- వైసీపీ నేత ఓవర్ యాక్షన్
- శ్రీవారి ఆలయం ఎదుట ఫొటో షూట్ తో హల్ చల్

**ఏపీ బ్యూరో:** గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయినా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదు. అక్కడక్కడా ఆ పార్టీకి చెందిన రౌడీ మూకలు రెచ్చిపోతూనే ఉన్నారు. తమ పార్టీయే ఇంకా అధికారంలో ఉన్నట్టు ఫీలయిపోతున్నారు. ప్రజాస్వామికవాదులు, నిత్యం జనం కోసం తపించే చంద్రబాబు సీఎంగా, పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ కొందరు వైసీపీ నేతలు సిగ్గూ ఎగ్గూ లేకుండా ప్రవర్తిస్తున్నారు. తాజాగా తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి అనుచరుడు వంశీధర్‌రెడ్డి రెచ్చిపోయాడు. నలుగురు వ్యక్తిగత ఫొటోగ్రాఫర్లలో ఆలయ ప్రాంగణంలో ఫొటోషూట్ నిర్వహించారు. ఇంత జరుగుతున్నా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పట్టించుకోలేదు. వంశీధర్ రెడ్డి వ్యవహారంపై భక్తులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు చర్యలు తీసుకొని .. వైసీపీ రౌడీ మూకలను కట్టడి చేయాలని కోరుతున్నారు.



# వైసీపీ నేత ధర్మాన కృష్ణ దాస్ మాజీ పీఏ ఇంట్లో ఏసీబీ రెయిడ్స్

**ఏపీ బ్యూరో:** వైసీపీ అధికారంలో ఉన్నదని ఇష్టారాజ్యంగా రెచ్చిపోయి అక్రమాలకు పాల్పడ్డ నేతలకు ఇప్పుడు వెన్నులో వణుకుపుడుతోంది. సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని అడ్డగోలు కామెంట్లు చేసిన వారికి ఇప్పటికే పోలీసులు పులుసు తీస్తున్నారు. మరోవైపు అక్రమార్కుల మీద సైతం చంద్రబాబు నేతృత్వంలోని సర్కారు ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా వైసీపీ నేత మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాజీ పీఏ మురళి నివాసాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వైసీపీ హయాంలో కృష్ణదాస్ వద్ద ప్రభుత్వ పీఏగా మురళి పనిచేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు సోదాలు చేపట్టారు. కోటబొమ్మాళి మండలం దంత గ్రామంతో పాటు, లింగంనాయుడిపేటలోని ఆయన నివాసాల్లో తనిఖీలు చేశారు. మురళి పనిచేస్తున్న బుడితి సీహెచ్‌సీలో పలు పత్రాలు పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు సాయంత్రం వెల్లడించే చాన్స్ ఉంది.



# నాని తల్లిగా రమ్యకృష్ణ

దసరా సినిమా కాంబినేషన్ లో తయారవుతున్న సినిమా పారడైజ్. శ్రీకాంత్ ఓదెల దర్శకుడు, సుధాకర్ చెరుకూరి నిర్మాత, నాని హీరో. ఈ సినిమా చాలా భారీ సినిమా అని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక్కో స్టార్ కాస్ట్ బయటకు వస్తోంది. ఈ సినిమాలో విలన్ పాత్రకు సీనియర్ హీరో మోహన్ బాబును తీసుకున్నారని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఇప్పుడు మరో వార్త ఏమిటంటే సీనియర్ హీరో రమ్య కృష్ణను కూడా ఈ సినిమాకు తీసుకుంటున్నారన్నది. సినిమాలో హీరో తల్లి పాత్ర కోసం రమ్యకృష్ణను తీసుకుంటున్నారని తెలుస్తోంది. ఈ సినిమాకు తల్లి పాత్ర చాలా కీలకం. అసలు ఈ పాత్రతో కథ ముడిపడి వుంటుందని, హీరో క్యారెక్టరైజేషన్ ఆధారపడి వుంటుంది తెలుస్తోంది. అందువల్ల రమ్యకృష్ణ లాంటి నటి అయితే ఆ పాత్రకు వెయిట్ వస్తుంది. అందుకే ఆమెను తీసుకుంటున్నారని బోగట్టా. ఈ సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ కోసం ఓ గ్లింప్స్ కట్ చేసారు. కానీ ముందే టైటిల్ లీక్ అయిపోయిందని, ప్రస్తుతానికి దాన్ని పక్కన పెట్టారు. హీరో నాని ప్రస్తుతం హిట్ 3 సినిమా చేస్తున్నారు. దాని తరువాత ఈ పారడైజ్ సినిమా మీదకు వస్తారు.

## జయం రవి దంపతులు మళ్లీ కలుస్తున్నారా?..
# విడాకుల కేసులో మరో ట్విస్ట్



తమిళ నటుడు జయరవి ఆర్తీ దంపతులు విడాకులు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసు ఫ్యామిలీ కోర్టులో ఉంది. ఇటీవలే విచారణకు రాగా? ఇద్దరు పునరాలోచించుకోవాలని..కొంత కాలం పాటు కలిసి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోర్టు అదేశించింది. సయోధ్య కేంద్రంలో మధ్యవర్తిత్వానికి హాజరు కావాలని దంపతులకు కోర్టు ఆదేశాలిచ్చింది. అయితే ఇద్దరు తాజాగా అక్కడ హాజరయ్యారు. మధ్య వర్తితో పాటు ఒక గంటపాటు చర్చ సాగింది. ఈ క్రమంలో ఇద్దరు సానుకూలంగా స్పందించి మాట్లాడుకున్నారుట. ఎలాంటి ఆందోళన లేకుండా ఒకరి అభి ప్రాయాలు ఒకరు పంచుకున్నట్లు సమాచారం. పిల్లల కోసమైనా కలిసి జీవించాలనే ఆలోచన పడ్డట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీంతో వాళ్లిద్దరు మళ్లీ కలిసి జీవిస్తారనే ప్రచారం ఊపందుకుంది. కోర్టు ఇచ్చిన గడువుకు ఇంకా సమయం ఉంది. ఈలోగా ఇద్దరు ఒకర్ని ఒకరు అర్థం చేసుకుని కలుసుకుంటే? అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని నిపుణలు భావిస్తున్నారు. మరి తుదిగా ఏం జరుగుతుంది? అన్నది చూడాలి. సెప్టెంబర్ లోనే జయం రవి విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఆర్తీ తన ప్రమేయం లేకుండా ప్రకటిచడం ఏంటని తప్పుబట్టింది. ప్రతి గా రవి లాయర్ ద్వారా నోటీసులు పంపామని, ఈ విషయం ఆర్తీ తల్లిదండ్రులకు తెలుసునని...పెద్దలంతా చర్చిం చుకున్న తర్వాతే నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నాడు. తాజాగా ఫ్యామిలీ కోర్టు ఆదేశాల మేరకు హాజరైన కౌన్సిలింగ్ లో పురోగతి కనిపిస్తుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాల్సి ఉంది. 2009లో జయం రవిఆర్తీ వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు కూడా కలరు.

# కలర్ ఫుల్ గా గేమ్ చేంజర్ సాంగ్




శంకర్ పాటలంటేనే వాటి క్రేజ్ వేరుగా ఉంటుంది. భారీ సెట్టింగులు, విదేశాల్లో షూటింగ్స్ కనిపిస్తూ ఉంటాయి. గ్లోబల్ స్టార్ రాంచరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమా గేమ్‌ఛేంజర్. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఈ మూవీని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది టీం. గేమ్‌ఛేంజర్ నుంచి ఇటీవలే విడుదల చేసిన మూడో సాంగ్ నానా హైరానా ప్రోమో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎస్ థమన్ కంపోజిషన్‌లో కార్తీక్, శ్రేయా ఘోషల్ పాడారు. శంకర్ సినిమాలంటే అందమైన లొకేషన్స్, కలర్ ఫుల్ సాంగ్స్ ఉండాల్సిందే. ఈ పాట కూడా శంకర్ ఆల్ టైమ్ సూపర్ హిట్ కలర్ ఫుల్ ఆల్బమ్స్‌లో ఒకటిగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే రిలీజ్ చేసిన రా మచ్చ సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తోంది. జరగండి జరగండి సాంగ్‌కు కూడా మంచి స్పందన వస్తోంది. అంచనా (ఊహించని) వేయలేని దాని కోసం ప్రిపరేషన్.. అంటూ లాంచ్ చేసిన గేమ్ ఛేంజర్ టీజర్ థీమ్ నెట్టింట హైప్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌కు కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# నెపోటిజానికి కారణం మీడియానే
## – స్టార్ కిడ్స్ ను నిత్యం చూపించేది వాళ్లే
## – కృతి సనన్

సినీ పరిశ్రమలో నెపోటిజం అనే మాట తరచుగా వినిపించేది. సినీ కుటుంబాలకు చెందిన వాళ్లకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విమర్శలు రావడం సర్వసాధారణం. కానీ, ఈ వివాదం కేవలం పరిశ్రమ వరకే పరిమితం కాకుండా, ప్రేక్షకులు, మీడియా కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని నటి కృతి సనన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గోవాలో జరిగిన 55వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పాల్గొన్న ఆమె, ఈ అంశంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. "నెపోటిజానికి కారణం ఒక్క పరిశ్రమ కాదు. ప్రేక్షకులు, మీడియా కూడా సమానంగా బాధ్యత వహిస్తాయి. మీడియా తరచూ స్టార్ కిడ్స్‌పై ఎక్కువ ఫోకస్ చేస్తుంది. అది చూస్తూ, ప్రేక్షకులు వారిని చూసేందుకు ఆసక్తి చూపుతారు. దాంతో, పరిశ్రమ వాళ్లతోనే సినిమాలు చేయాలని భావిస్తుంది. ఈ సర్కిల్ ఒక దశలో ఆగకుండా కొనసాగుతూ ఉంటుంది," అని కృతి వివరించారు.

అయితే, ప్రతిభ ఉంటేనే అవకాశాలు లభిస్తాయని, టాలెంట్ లేకపోతే పరిశ్రమలో నిలవడం అసాధ్యమని ఆమె అన్నారు. "మీరు ఎంతటి ఫ్యామిలీ నుంచి వచ్చినా, మీలో టాలెంట్ లేకపోతే ప్రేక్షకులతో మీకు కనెక్ట్ కావడం చాలా కష్టం. టాలెంట్ ఉన్నవారికి ప్రేక్షకులు ఎప్పుడూ గౌరవం ఇస్తారు," అని కృతి నెపోటిజంపై మరింత స్పష్టత ఇచ్చారు. ఈ వివరణ కాంట్రవర్సీలకు దూరంగా ఉండటం మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కృతి సనన్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె మహేష్ బాబు 1నేనొక్కడినే చిత్రంతో తెలుగు సినీ రంగంలోకి అడుగుపెట్టారు. ఆ సినిమా ఆమెకు బాలీవుడ్‌లో అవకాశాలను తెచ్చింది. తరువాత ఆమె టైగర్ శ్రాఫ్ సరసన హీరోపంతి సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు.

ప్రస్తుతం ఆమెకు బాలీవుడ్‌లో మూడు ప్రాజెక్ట్స్ లైన్‌లో ఉన్నాయి. ఇక కృతి సనన్ సోదరి నుపూర్ సనన్ కూడా తెరపై గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆమె రవితేజ టైగర్ నాగేశ్వరరావు చిత్రంలో హీరోయిన్‌గా పరిచయమై ప్రేక్షకుల మనసు దోచుకున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.